ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

గురువారం 09, నవంబర్ 2023 16 పేజీలు





## ఎవరినో గెలిపించడానికో.. ఓడించడానికో కాదు

అసెంబ్లీకి ఎర్రజెండాను పంపడం కోసమే

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

భద్రాద్రి గడ్డపై ఎగిరేది ఎర్రజెండానే.. సీపీయం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

2లో...

# తుమ్మల నివాసంలో.. పోలీస్ సోదాలు

తుమ్మల ప్రచారంలో ఉన్న సమయంలో తనిఖీలు

కక్షపూరితంగా వ్యవహరిస్తే తగిన మూల్యం

కేసిఆర్ నా ముందు బచ్చా

మంత్రి అజయ్ స్థాయి ఎంత

డిపాజిట్ కోసమే చిల్లర పనులు

కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల

ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 7 :
ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసాల్లో బుధవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. నగరంలోని గొల్లగూడెంలో తొలుత పోలీసులు ఈ సోదాలు జరిపారు. అనంతరం బైపాస్‌రోడ్‌లోని శ్రీసిటిలో కూడా ఏకకాలంలో వరుస సోదాల పరంపర కొనసాగింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు ఉదయం తుమ్మల తన నివాసం నుంచి వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన అనంతరం పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల సతీమణితో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. తుమ్మల ఇంట్లో పెద్ద ఎత్తున డబ్బులు, ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువులు ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎలాంటి డబ్బు, ఇతర వస్తువులు లభించలేదని సమాచారం. 2లో...

# రాక్షస పాలనను.. అంతం చేద్దాం



కొత్తగూడెంలో ప్రజా పాలన తెచ్చుకుందాం

సీపీఐ అభ్యర్థి కూనంనేని

కూనంనేని నామినేషన్‌కు తరలివచ్చిన జనం

మార్కెట్ యార్డు నుంచి భారీ ప్రదర్శన

ప్రదర్శన అగ్రభాగాన నారాయణ, పొంగులేటి, కూనంనేని

2వ పేజీలో...

## కేటీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరిన సీపీఐ కౌన్సిలర్లు

కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్



16లో..



# మాపై ఐటీ దాడులకు కుట్ర

పోలీస్ అధికారులు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలి

నీచాతినీచంగా ప్రవర్తిస్తే ప్రతిఫలం అనుభవిస్తారు

ఆత్మగౌరవం కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నారు

గోడగడియారాల్ని కూడా రాజకీయం చేశారు

కాంగ్రెస్‌లో చేరినప్పుడే దాడులు జరుగుతాయని ఊహించా

రాష్ట్ర పిసిసి కో చైర్మన్ పొంగులేటి

ప్రభాతవార్త, ఖమ్మం, నవంబర్ 8:
పోలీస్ అధికారులు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని నీచాతి నీచంగా ప్రవర్తిస్తే ప్రతిఫలం అనుభవిస్తారని రాష్ట్ర పిసిసి కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం ఖమ్మంలోని పొంగులేటి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు అనుపరిస్తున్న విధానాలను ఉపసంహరించుకోని ఎడల తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. ప్రజా స్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను పోలీసులను అడ్డం పెట్టుకుని

2వ పేజీలో...




## కందాళ నామినేషన్ దాఖలు

మన ఆత్మగౌరవాన్ని కొనాలని చూసే వాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలి : కందాళ

2లో...

# ఆయిల్ ఫెడ్‌లో రిఫైనరి.. చిచ్చు

ఎన్నికల వేళ సంఘటితమవుతున్న రైతాంగం

తుమ్మల ప్రకటనకు విలువివ్వని యాజమాన్యం

చైర్మెన్ తాజా చర్యతో ప్రభుత్వానికి నష్టమా

పనిగట్టుకుని కెలికారెందుకనో

కృష్ణారెడ్డి చెబుతున్న "సెటిలర్లు" ఎవరు

అశ్వారావుపేట–ప్రభాతవార్త
తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో మరో వివాదం రాజుకుంది. "క్రూడాయిల్ రిఫైనరి" నెలకొల్పే అంశం ఇప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాల పామాయిల్ రైతుల ఆత్మాభిమాన సమస్యగా పరిణమించి.,సమాఖ్య కు కొత్త తలనొప్పయింది. 2000 సంవత్సరంలో నాటి ఎండి డాక్టర్ రాధ ఉన్నప్పుడు.,పబ్లిక్ సెక్టార్‌లో రిఫైనరీ అంత ప్రయోజనకారి కాదనే నివేదికల నేపథ్యంలో అసలీ


మార్కెట్‌లోకి రానున్న ఖమ్మం బ్రాండ్‌తో నూనెలు : తుమ్మల



2వ పేజీలో...

# మాపై ఐటీదాడులకు కుట్ర

## (మొదటి పేజీ తరువాయి..)

బిఆర్ఎస్ పార్టీ కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. తాత్కాలికంగా ఇబ్బందులు ఉన్నప్పటికి ఎన్ని దాడులు చేసిన బెదిరే ప్రసక్తి వుండదన్నారు. కొద్దిరోజుల్లోనే బిఆర్ఎస్ నేతల సూచనల మేరకు తనతోపాటు అనుచరుల మీద వ్యూహం పన్నుతున్నారని ఆరోపించారు అక్రమంగా సంపాదించిన లక్షలాధికోట్లతో ఓట్లను కొనాలని చూస్తున్న కేసిఆర్ పథకం నెరవేరదన్నారు.సియం కేసిఆర్ స్థాయి మరచి కరటక దమనుకులు వాడిన పదం విచిత్రంగా ఉందని దానికి అర్థం ఏమిటో పరమార్థం ఏమిటో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడినట్లుగా భావిస్తానన్నారు. కాంగ్రెస్‌లో చేరినప్పుడే ఈ దాడులు జరుగుతాయని తెలిసినప్పటికి కాంగ్రెస్‌ను నమ్ముకొని ఆ పార్టీలో చేరడంవల్ల మంచి అవకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ గూటి పక్షులు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయని నేతల మీద ఫోకస్ చేసి ఐటి, ఈడి దాడులు ముందే ఊహించామన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు సహకారంతో ఈ దాడులకు పాల్పడుతున్నారని తద్వారా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తన కుమారుడు గోడ గడియారాలు ప్రతి ఒక్కరికి ఇచ్చిన సమయంలో రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు.

కేసిఆర్ వల్ల తాను ఏ పదవి పొందలేదని నీచాతినీచమైన దిగజారుడు రాజకీయాలు చేయడం తగదన్నారు. కాళేశ్వరం డామ్‌కు బాధ్యులైన వారిపై కేసులు పెట్టకుండా అరెస్టు చేయలేదని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రపంచంలో కాళేశ్వరం రోల్‌మోడల్ ప్రాజెక్టని పదేపదే గొంతు చించుకున్న కేసిఆర్ ఎంత అవినీతికి పాల్పడింది దీనిని బట్టి విశదమవుతుందన్నారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు ఏదోఒక సమయంలో వాష్‌అవుట్ అవుతాయని అన్నారు.

ఒకవేళ కూలిపోతే కొన్ని వందల గ్రామాలు మునిగిపోయి నాశనం కాకముందే యుద్ధప్రాతిపదికన కూలగొట్టి పునర్నిర్మాణం చేపట్టాలని డిమండ్ చేశారు.

ఈ సమావేశంలో ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య, నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, చావా శివరామకృష్ణ, స్వర్ణకుమారి పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్‌లో "రిఫైనరి" చిచ్చు

## (మొదటి పేజీ తరువాయి..)

ప్రతిపాదనని ప్రభుత్వాలు ముందుకు తేలేకపోయాయి. ఐతే ప్రస్తుత కెసిఆర్ సర్కార్ మాత్రం ఫెడరేషన్ అజమాయిషీలో "నూనెశుద్ధి" కర్మాగారాన్ని "సిద్దిపేటలో" నెలకొల్పేందుకు టెంకాయ కొట్టేసింది. భౌగోళిక సానుకూలత వంటి సాంకేతిక వెసులుబాటు వల్లనే ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నామని సర్కార్ చెప్పింది. ఇందులో నిజం కూడా లేకపోలేదు. కాకపోతే ఈ ప్రాంత రైతుల్లో సహజ కదలిక మొదలయింది. రాష్ట్ర పామాయిల్ ఉత్పత్తిలో 80శాతానికి పైగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల కష్టముంటే.,రిఫైనరీని ఎక్కడో ఫీజిబిలిటీ లేని చోట్ల ఎలా పెడతారంటూ కొద్దిరోజులుగా లోలోపల రైతాంగం మధనపడుతూ వస్తున్నది. తమ శ్రమతో సంపాదించిన డబ్బుతో ఎక్కడో అభివృద్ధి చేయడమేమిటనే అసమ్మతి కూడా రగులుకున్నది. ఇదిలా ఉన్న పరిస్థితుల్లో పామాయిల్ రైతు సంఘ ప్రతినిధులు కె.పుల్లయ్య-తుంబూరు.మహేశ్వరరెడ్డిల నేతృత్వంలో 26.10.2023 నాడు ఫెడరేషన్ ఎండిని కలిసి వినతిపత్రం అందించారు. రెండు శక్తివంతమైన ప్రాసెసింగ్ యూనిట్లున్న అశ్వారావుపేట-దమ్మపేట మండలాల్లోనే "ఆయిల్ రిఫైనరి" పెట్టేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈసందర్భంగా వారితో ఎండి ఒక మాట అన్నారు. "ఏనాడూ రైతాంగం ఈ విషయంలో కనీస విజ్ఞప్తి చేయలేదు కదా.,ప్రభుత్వమేమో సిద్దిపేట ని ఎంపిక చేసింది" అని స్పందించారాయన. ఇప్పుడు అసలు విషయానికి వద్దాం.

### మంత్రి హోదాలో తుమ్మలే ప్రకటించారు సార్ :

ఇదే కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రి హోదాలో తుమ్మల నాగేశ్వరరావు 21.07.2016 తేదీన అశ్వారావుపేటలో రిఫైనరీకి సంబంధించి ప్రకటన చేశారు. ప్రభాతవార్త దీన్ని ప్రముఖంగా ప్రచురించిందానాడు. "ఖమ్మం బ్రాండ్స్" పేరుతో "విజయ ఆయిల్స్" బదులుగా సమాఖ్య ఆధ్వర్యంలోనే భారీ ఎత్తున ఎడిబులాయిల్ రిఫైనరీ పెట్టబోతున్నట్లు స్వయంగా నాటి అమాత్యులే చెప్పారు. సరే తర్వాతి కాల మాన పరిస్థితుల్లో అది జరగలేదు అది వేరే విషయం. కానీ ఈ సందర్భాన్ని ఎందుకు గుర్తు చేస్తున్నామంటే.,పుల్లయ్య-మహేశ్వరరెడ్డి లు ఇచ్చిన విజ్ఞప్తి సమయంలో "ఇంతదాకా ఎవరూ అగడలేదని" ఎండి శెలవిచ్చారు కదా. అంటే నాటి మంత్రి తుమ్మల చేసిన ప్రకటన బహుశా ఆయన ఎరుకలో ఉండిఉండకపోవచ్చు. అందువల్ల అడగలేదని వంక చెప్పడం మాత్రం సహేతుకం కాదని చెప్పడం మా ఉద్దేశ్యం. సరే ఇలాంటివన్నీ జరుగుతూనే ఉంటాయి. ఐతే స్థానిక రైతులు కోరినంత మాత్రాన నిముషాలమీద సర్కార్ నిర్ణయాలను మార్చుకుటుందని ఎవరూ అనుకోరు. కాకపోతే ఉమ్మడి ఖమ్మం జిల్లాల పామాయిల్ రైతులందరి ఆకాంక్షగా ఈరోజున రిఫై నరీ కాంక్ష పురుడుపోసుకున్నది. ఈ పరిస్థితిల్లో టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ కంచర్ల రామ కృష్ణారెడ్డి అకస్మిక రంగ ప్రవేశం సున్నితమైన ఈ అంశాన్ని జఠిలం చేసిందని రైతాంగమంతామూకుమ్మడి అసమ్మతిని బహిర్గతం చేయడం పరిస్థితికి అద్దం పడుతున్నది.

### కంచర్ల ఏమన్నారు ?

ఆయనేమీ పెద్దగా మాట్లాడలేదు. అన్నది ఒక్కటే. సిద్దిపేటే ఖాయమని బల్లగుద్దారంతే. మంగళవారం రామకృష్ణారెడ్డి పనిగట్టుకుని మరీ అశ్వారావుపేటకు వచ్చి.,కెలికారు. ఇంకేముంది తేనెతుట్టె లేచింది. "సిద్దిపేట వేదికని మార్చి మీరు మాకు రిఫైనరీ ఇవ్వకున్నా ఫర్వాలేదు.,కానీ ఇలా మావద్దకు వచ్చి మీకు లేదు ఫో., అనే సౌండ్ స్ఫురించేలా మాట్లాడటం ఒకరకంగా రెచ్చగొట్టినట్లు కాదా" అంటూ నిష్ఠూరాలు సహజంగానే పెల్లుబికాయి. పైగా సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీ కి రెండోసారి భూమిపూజ జరిగిన సందర్భంగా ఈయన వాడిన "సెటిలర్స్ డైలాగ్" కూడా ప్రస్తావనకు వచ్చింది. ఆంధ్రానుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారిపట్ల ఆయనకు మంచి అభిప్రాయం లేదనే అపప్రదతో ఇదంతా ఒకటి కాదు నానా గందరగోళానికి అనారోగ్యకర వాతావరణాన్ని దారితీసింది. ఈ పర్యవసానంతోను.,ఛైర్మెన్ ప్రెస్‌మీట్ దెబ్బతో రిఫైనరీ సాధన సమితి ఏర్పాటుకు బాట పడింది. పరిస్థితులు చేయాదాటకముందే ఆయిల్‌ఫెడ్ స్పందించాలి. ఫ్యాక్టరీలు ఎక్కడున్నా ఈ ఆస్థులన్నీ ఉమ్మడి తెలంగాణావేనని, ఇందులో ప్రాంతీయ వాదానికి తావులేదనే భావనను అన్ని ప్రాంతాల రైతుల్లో కల్పించాలి. ఎందుకంటే ఇది చాలా సున్నితమైన అంశం కాబట్టి. సమాఖ్యగానీ.,ప్రభుత్వంగానీ ఇలా ప్రాంతీయ అసమానతలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదు. కాకపోతే ప్రోత్సహించడంలేదనే నమ్మకాన్ని కూడా అందరిలో కల్పించాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో రిఫైనరి పెడితే ఏదో ఇక్కడి నిరుద్యోగులకు ఎంతో కొంత ఉపాధి దొరుకుతుందని ఇక్కడివారు ఆశించడం ధర్మమే. ఇదే కాంక్ష రాష్ట్రంలోని ఇతరచోట్ల కూడా ఉంటుంది. దీన్ని కాదనలేం. అందువల్ల సమన్వయంతో పనిచేసుకుపోయేలా ఆయిల్‌ఫెడ్ తక్షణ చర్యలకు పూనుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

# ఎవరినో గెలిపించడానికో.. ఓడించడానికో కాదు

**భద్రాచలం, ప్రభాతవారర్త :**

ఎవరినో గెలిపించడానికో మరెవరినో ఓడించడానికో సీపీఐ(ఎం) పోటీ చేయడం లేదని, కేవలం తెలంగాణ అసెంబ్లీలో ఎర్రజెండాను పంపడం కోసమే భద్రాద్రి గడ్డపై తిరిగి ఎర్రజెండాను రెపరెపలాడించడం కోసమే ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీకి సిద్ధమయ్యామని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం ఎర్రజెండా సత్తా చాటాలని సీపీఐ(ఎం) కార్యకర్తల నామినేషన్ భారీ ర్యాలీ సాగింది. ముందుగా మార్కెట్ యార్డ్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా భద్రాచలంలో సీపీయం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య నామినేషన్ సందర్భంగా జరిగిన సభలో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు మాట్లాడుతూ ..

భద్రాద్రి గడ్డపై ఎగిరేది ఎర్రజెండానే అని ధీమా వ్యక్తం చేశారు. భద్రాద్రి కమ్యూనిస్టుల కంచుకోట అని, భద్రాచలం వాసుల మదిలో ఎర్రజెండా పదిలంగా ఉందని సభకు వచ్చిన జనాన్ని చూస్తుంటే అర్థం అయ్యిందని అన్నారు. ప్రదర్శన అగ్రభాగాన పోలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య, డా.మిడియం బాబురావు, అన్నవరపు కనకయ్య బండారు రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్ వంటి అగ్రనాయకత్వం ప్రదర్శనలు ముందు భాగంలో ఉండి నడిపించారు. సీపీఐ పార్టీకి పట్టుకొమ్మలా ఉండే డోలు కొయ్య నృత్యాలు, గిరిజన కళావృత్యాలు, తీన్మార్ డ్యాన్స్‌లతో చేతబడి సీపీఐ (ఎం) అభ్యర్థులను గెలిపించడి అంటూ ప్రదర్శనలో పాల్గొన్నారు.

# జిల్లాలో భారీగా కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

### నామినేషన్ల ఘట్టానికి రేపటితో ముగింపు

**ఖమ్మం,నవంబర్ 8, ప్రభాతవార్త ః**

ఖమ్మం జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. బుధవారం జిల్లాలోని 5నియోజకవర్గాల్లో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈసారి ఎన్నికలు పకడ్బందీగా జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుండగా, అభ్యర్థులు కూడా అందుకు తగ్గట్లుగానే తమ ప్రచార పర్వాన్ని ముమ్మరం చేశాయి. ఈ నెల 10వ తేదీతో నామినేషన్ల స్వీకరణకు చివరితేది కావడంతో ఇప్పటికే ప్రజల పార్టీల అభ్యర్థులు 2,3సెట్లను దాఖలు చేశారు. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. నామినేషన్ల దాఖలు చేయటంలోనూ తమ అనుచరుల చేత నామినేషన్లు దాఖలు చేయిస్తూ ప్రత్యర్దులకు చుక్కలు చూపిస్తున్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఖమ్మం జనరల్ నియోజకవర్గంకు 6 మధిర ఎస్సీ నియోకవర్గంకు 4, వైరా ఎస్టీ నియోజకవర్గంకు నిల్, సత్తుపల్లి ఎస్సీ నియోజకవర్గంకు 8 నామినేషన్లు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు బుధవారం స్వాకరించారు.

– ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం : తుమ్మల నాగేశ్వరరావు 1 ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, బాణాల లక్ష్మణాచారి 2 స్వతంత్ర అభ్యర్ది, పాల్వంచ రామారావు 1 ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ, గుర్రం సత్యనారాయణ 1 స్వతంత్ర అభ్యర్ది 5 లిక్కి కృష్ణారావు 1 స్వతంత్ర అబ్యర్ది,

– పాలేరు నియోజకవర్గం : కందాల ఉపేందర్‌రెడ్డి 1 భారత రాష్ట్ర సమితి, దూలం వెంకటనారాయణ 1 ప్రజావాణి పార్టీ, అల్లిక వెంకటేశ్వరరావు 1 బహుజన సమాజ్ పార్టీ, మారుబాబు కేసాని 1 స్వతంత్ర అబ్యర్ది, రామిరెడ్డి సుంకిరెడ్డి 1 స్వతంత్ర

– మధిర నియోకవర్గం :కళ్యాణం రమేష్ 1 స్వతంత్ర అభ్యర్ది, రామచంద్రయ్య జంగం 1 స్వతంత్య్ర అభ్యర్ది, కొత్తపల్లి బాబు 1 స్వతంత్ర అభ్యర్ది, భట్టి విక్రమార్క మల్లు 1 ఇండియాన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ .

– సత్తుపల్లి నియోజకవర్గం :ఇస్నాపల్లి రామారావు 1 స్వతంత్ర అభ్యర్ది, బీరెల్లి లాజర్ 1 స్వతంత్ర అభ్యర్ది, భారతి మాచర్ల 1 కమ్యూనిష్టు పార్టీ ఆప్ ఇండియా (మార్కిస్ట్), కుక్కమూడి బాలప్రసాద్ 1 సకలజనుల పార్టీ, మట్టా రాగమయి 1 ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఆకుల పాల్ 1 పిరమిడ్ పార్టీ ఆప్ ఇండియా, మాదుగుల చిన్న కృష్ణయ్య 1 స్వతంత్ర అభ్యర్ది ఉన్నారు. నేడు నామినేషన్‌లో భారీగా దాఖలు కానీ ఉన్నాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలు చేపట్టి తమ బలగంతో నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు. పోలీస్ యంత్రాంగం రిటర్నింగ్ కార్యాలయం పరిసరాల్లో పట్టుచీట్టమైన బాధ్యత ఏర్పాట్లు చేపట్టారు.

# తుమ్మల ఇంట్లో పోలీస్ సోదాలు

## (మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజాస్వామ్యం అంటే మరచిపోయి చిల్లర పనుల కోసమే ఇలాంటి పనులు చేయిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీ యంగా తనను ఎదుర్కొలేక చివరి ప్రయత్నంగా పోలీసులను వాడుకుంటున్నాడని మంత్రి హోదాలో డిపాజిట్ కోసమే ఇలాంటి కుయుక్తులు పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ హయాంలో ఖమ్మంలో ప్రజాస్వామ్యం అంటే మరచిపోయారని ఓటమి ఖరారైందని ఆవేశంతో ఇలాంటి కుట్రలు కుయుక్తులు ఎత్తుగడలకు పాల్పడటమేగాక పోలీసులు కూడా ఎందుకు సహకరిస్తున్నారో అంతుపట్టటంలేదన్నారు. కేసిఆర్ లాంటివాడే తన ముందు బచ్చా అని, మంత్రి అజయ్ స్థాయి ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. తన ఇంట్లో సోదాలు చేసినం తమాత్రన తాను తనతో వున్న కార్యకర్త కూడా బెదరడని ఈ ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. నాపైకి పోలీసులను పంపి మరకను చెరుపు కోవడంకోసం మంత్రి అజయ్ తన ఇంట్లో కూడా సోదాలు నిర్వహించుకుంటాడని తుమ్మల స్పష్టం చేశారు.

# రాక్షస పాలనను అంతం చేద్దాం...

**కొత్తగూడెం, నవంబర్ 8 – ప్రభాతవార్త:**

కొత్తగూడెంలో అరాచకాలు, ఆత్మహత్యలతో కూడిన రాక్షస పాలనను అంతం చేద్దామని సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో ప్రజాపాలన కోసం కంకికొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నామినేషన్ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదని, అధికార యంత్రాంగం చట్టబద్ధంగా పనిచేసే పరిస్థితి లేదని, ఇందుకు కారణం వనమా కుటుంబమేనని విమర్శించారు. ఇక్కడ వనమా కుటుంబం, అక్కడ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను దోచుకు తింటున్నారని ఆరోపించారు. తెలంగాణలో నిర్బంద పాలన కొనసాగుతోందని, ఈ అవినీతి అరాచక పాలన అంతం కోసమే కాంగ్రెస్, సీపీఐ పోటీ చేయాలని భావించాయని దీనికి టీజేఎస్ కూడా మద్దతు పలకడం గర్వకారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఎం సైతం తనను బలపరుస్తోందన్నారు. ఒప్పందానికి కట్టుబడి కాంగ్రెస్ సీపీఐ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కూనంనేని కోరారు. కామ్రేడ్లతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉందని, అందరం కలిసి బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణకు విముక్తి కలిగించాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో జరిగిన ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివా సరెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం అరాచకాలకు చరమగీతం పాడాలన్నారు. అందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సీపీఐ జాతీ య కార్యదర్శి కే.నారాయణ, సీపీఐ నాయకులు భాగం హేమం తరావు, పశ్యా పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, సాబీర్ పాషా, అయోధ్య, రావులపల్లి రాం ప్రసాద్, మహ్మద మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయా నంద్, సీపీఎం, టీజేఎస్ నాయకులు జునుమాల నగేష్, మల్లెల రామనాథం, మురళి పాల్గొన్నారు.

### కూనంనేని నామినేషన్‌కు తరలివచ్చిన జనం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నామినేషన్‌ను పురస్కరించుకొని బుధవారం కొత్తగూడెం పట్టణానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఎర్రచీరెలు, ఎర్రచొక్కాలు ధరించి లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డుకు తరలివచ్చారు. గిరిజనులు, గనికార్మికులు, పట్టణంలోని పలు వర్గాలకు చెందిన కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మార్కెట్ యార్డు నుంచి ప్రారంభమైన ప్రదర్శన మొర్రేడు బ్రిడ్జి, సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు సాగింది. డప్పుదళా చప్పుళ్లు, నృతానయల నడుమ ప్రదర్శన కొత్తగూడెంపట్టణ ప్రజలను ఆకర్షింపజేసే విధంగా ఉంది. ప్రదర్శన అగ్రభాగాని సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ నాయకులు భాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్కే సాబీర్‌పాషా, బి.అయో ధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయానంద్, సీపీఎం, టీజేఎస్ పార్టీల నాయకులు జునుమాల నగేష్, మల్లెల రామనాథం, ఆళ్ల మురళి పాల్గొన్నారు.

# కందాళ నామినేషన్ దాఖలు

**ఖమ్మం రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త**

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలోని నివాసం నుంచి బయలుదేరి మారెమ్మ తల్లి దేవాయలం దర్శించుకున్నారు. అనంతరం ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం ఆలోచించే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కొందరు వ్యక్తులు ఎక్కడినుంచో వచ్చి అహంకారంతో మన పాలేరు ప్రజలను కొనుక్కోవాలని చూస్తున్నారని అన్నారు. మన ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కొనాలని చూసే వారికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కళ్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. తన ఊపికి ఉన్నంత వరకు పాలేరు ప్రజల అభివృద్ధి కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, జడ్పి వైస్ ఛైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, 60 డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, కందాళ దీపిక, తదితరులు ఉన్నారు.

# మదన్‌లాల్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం



*వైరా,నవంబర్08,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో బుధవారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు కెసిఆర్ భరోసాతో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ సంక్షేమం గురించి వివరిస్తూ తెలంగాణ రాక ముందు ఏ విధంగా అభివృద్ధి ఉందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. కెసిఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవరనగ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోతు మదన్‌లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, సమన్వయకరనత బోయినపల్లి క్రిష్ణమూరినత, వర్తక సంఘం అధ్యక్షులు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళికృష్ణ, కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, కౌన్సిలర్ చల్లగొండ నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మోరంపూడి ప్రసాద్, మాదినేని ప్రసాద్, మోరంపూడి బాబురావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, నూకల వాసు, మరికంటి శివ, ఏదునూరి శ్రీనివాసరావు, దొంతెబోయిన గోపి, కామినేని శ్రీనివాసరావు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు బీబా, వుండ్రు శ్యామ్‌బాబు, తడికమళ్ళ నాగేశ్వరరావు, చింతలపూడడి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, కొణతాలపల్లి సుబ్బారావు, ఉయ్యూరి రామక్రిష్ణ, మేరుగు రత్నరాజు, మూల దుర్గాప్రసాద్, ఫణితి సురేష్, మడుపల్లి క్రిష్ణ, విలాసాగరం నరేష్, నారపోగు కిరణ్, నల్లగొండ నాని, గోరంట్ల చందు, శివ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వీడిన ఎంపీపీ మంగీలాల్-శ్రీనన్నతోనే మా పయనం

## కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు సర్పంచులు, ఎంపీటీసీలు

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*
బీఆర్ఎస్ పార్టీలోని కొందరి నాయకుల ఏకపక్ష ధోరణితో అనేకసార్లు అవమానానికి గురయ్యామని వారి ఒంటెద్దు పోకడలే తమని కాంగ్రెస్ పార్టీ వైపు నడిపించాయని తిరుమలాయపాలెం ఎంపీపీ బోడా మంగీలాల్ అన్నారు. మండలంలోని అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీటీసీలు, ఇద్దరు సర్పంచులతో కలిసి బుధవారం ఆయన చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అబ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....



బీఆర్ఎస్‌లో కనీసం గౌరవం కూడా లేదని ప్రోటోకాల్ కూడా పాటించకుండా అడుగడునా అవమానించారని ఆవేదన వ్యక్తంచేశారు. అనేక కార్యక్రమాల్లో తమకు కనీస సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారని వాపోయారు. ఆత్మాభిమానం, ఆత్మగైరవానికి మించింది మరొకటి లేదని మా పయనం కాంగ్రెస్ పార్టీ, పొంగులేటి శ్రీనన్నతోనేనని ఆయన శపథంలో భాగస్వామ్యం అవుతాయని కుండబద్దలు కొట్టారు. రాహుల్‌గాంధీ పాదయాత్రతో కాంగ్రెస్ పార ఈ్ట అధికారంలోకి వస్తుందన్న నమ్మకం కలిగిందని, పాలేరు అభివృద్ధిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి సాటి లేదని మంగిలాల్ స్ప ష్టం చేశారు.

**– బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు**

మండలంలోని మహామ్మదాపురం, వేదుళ్ళచెరువు, తాళ్ళచెరువు ఎంపీటీసీలు ఇస్లావత్ భద్రరవి, భూక్యా శాంత మోహన్, చుంచు వెంకటేశ్వర్లు, సోలిపురం, తిప్పారెడ్డిగూడెం సర్పంచులు హాలవత్ జ్యోతి, శ్రీను, వేల్పుల జయమ్మ, వీరన్న వీరికి ముందు కాకరవాయి కొక్కిరేణి ఎంపీటీసీలు బుద్దా వంశీ కృష్ణ, గుగ్గిల్ల అంబేద్కర్, మహమ్మదాపురం సర్పంచ్ బొడపట్ల సునీత, మాజీ సర్పంచ్ నర్సయ్య, అధికార బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. కాగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

# మట్టా నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

*తల్లాడ, నవంబర్ 08, ప్రభాతవార్త*
సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మట్టా రాగమయి నామినేషన్ కార్యక్రమం గురువారం సత్తుపల్లిలో జరుగుతున్నందున మండలం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిఎన్ఆర్ గార్డెన్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడ కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జక్కంపూడి కృష్ణమూర్తి, దగ్గుల రఘుపతిరెడ్డి, అయిలూరి వెంకట కోటారెడ్డి, గోవిందు శ్రీను, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, భీమిరెడ్డి కృష్ణారెడ్డి, దీవెల కృష్ణయ్య, పసుమర్తి చందర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండలం నుండి అధిక సంఖ్యలో



తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి. మీర్జా మైబు, మారెళ్ళ మల్లిఖార్జున్, మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మిపద్మావతి, వేమిశెట్టి నాగన్న, దుండేటి వీరారెడ్డి, మూకర ప్రసాద్, గుర్రం శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వర్లు, వడ్డే రామారావు, పైడిపల్లి రవి, వడ్డే రామారావు, పగడాల లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలపై పార్టీలు హామి ఇవ్వాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్*
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరుగు సాధారణ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో అసంఘటిత రంగాల కార్మికులకు కనీస వేతన హామి అమలు వాగ్ధానం ఎందుకు చేయడం లేదని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య ప్రశ్నించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రజాపంధ పార్టీ కార్యాలయంలో కొత్తపల్లి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలమంది కార్మికులు కనీస వేతనానికి నోచుకోవడంలేదని వారికి ఉపాధి, ఉద్యోగభద్రత చట్టం లేదన్నారు. రాష్ట్ర జనాభాలో 30 నుండి 40శాతం ఉన్న అసంఘటిత రంగాల కార్మికులు ప్రధాన రాజకీయ పార్టీలను నిలదీయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పోరాడి సాదించుకున్న చట్టాలను రద్దు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాసి నూతన లేబర్‌కోడ్‌లను కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చారని దీనిపై ఆయా పార్టీలు తమ వైఖరిని ప్రకటించాలన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలు నాలుగు నెలల నుండి రావడం లేదని, మోడల్ స్కూల్స్, హాస్టల్ వర్కర్స్ వేతనాలు ఇవ్వడం లేదని ఇలా అనేక రంగాల సమస్యలపై దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం, సహాయ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల యాకయ్య, కార్యవర్గ సభ్యులు బీకు, శ్రీరాం పుల్లయ్య, లచ్చయ్య, వెంకన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ టీచర్ దుర్మరణం





*తిరుమలాయపాలెం, నవంబర్ 8, ప్రభాతవార్త :*
మండలంఒలని ఇస్లావత్ తండా అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న దేవరశెట్టి రమ భర్త రాంబాబు ఇద్దరు కలిసి ఖమ్మంలో చదువుతున్న తమ పాప రుషితను కలవడానికి వెలుతుండగా ఖమ్మం నందు పీవీఆర్ గార్డెన్ దగ్గర ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతురాలికి కుమారుడు భరత్ (20)సంవత్సరాలు, కుమార్తె రుషిత (18)సంవత్సరాలు ఉన్నారు. ఈమె అంగన్వాడీ టీచరుగా ఇస్లావత్ తండా గ్రామపంచాయితీలో కేశతండా ఆవాసము నందు విధుల నిర్వహిస్తారు. ఈ దుర్ఘటన తెలిసిన వెంటనే ఐసీడీఎస్ సీడీపీవో బాలత్రిపుర సుందరి, సూపర్‌వైజర్ ప్రసన్న, బక్కమ్మ, పర్వీన్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పెద్దఎత్తున్న తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీఐటీయు మండల కార్యదర్శి వసపంగు వీరన్న, సలవాది పద్మ, సారిక, శ్వేత, మంజుల, సుహాసిని, కేతమ్మ, విజయరాణి, కవిత, మాదురి, పద్మ, సునీత, ఉపేంద్ర, గాయత్రి, రజని, పుష్ప, పద్మ, లలిత, దస్మ, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

## నేడు మదన్‌లాల్ నామినేషన్

*వైరా,నవంబర్08,ప్రభాతవార్త:*
వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ మధ్యాహ్నం 2గంటలకు నామినేషన్ వేస్తారని మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలురుపాడు, కారేపల్లి కార్యకర్తలు తరలిరావాలని ర్యాలీగా నామినేషన్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వైరా మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలతో తరలిరావాలన్నారు. కావున పార్టీ నాయకులు, అభిమానులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.

## విశ్రాంత హాస్టల్ వార్డెన్ శ్రీనివాసరావు మృతి

*చింతకాని, నవంబర్ 8, ప్రభాతవార్త :*



మండల పరిరధిలోని నాగులవంచ సంక్షేమ విశ్రాంత హాస్టల్ వార్డెన్ పెరబోయిన శ్రీనివాసరావు (68) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున ఖమ్మం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. వార్డెన్ శ్రీనివాసరావు గత కొంతకాలం నుండి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతు న్నారని దీంతో పరిస్థితి విషమించడంతో గత 4రోజుల క్రితం ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు. పెరబోయిన శ్రీనివాసరావు స్వస్థలం కామేపల్లి. ఉద్యోగం నిమిత్తం నాగులవంచ సంక్షేమ హాస్టల్‌లో వార్డెన్‌గా పనిచేస్తున్నారు. మృతుడు శ్రీనివాసరావుకు భార్య విజయలక్ష్మీ, కూతురు ప్రియదర్శిని ఉన్నారు.

## మద్దులపల్లిలో మద్యం సీసాలు స్వాధీనం

*కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :*
కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన షేక్ మహిబ్‌కు చెందిన బెల్ట్ షాపులో సుమారు రూ.6వేలు విలువైన 33మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు.






# ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామపంచాయతీలో వివిధ గ్రామాల నుండి బుధవారం స్థానిక సర్పంచ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్సా సునీత పెనుబల్లి తిరుపతిరావు, పెనుబల్లి భద్రయ్య, కొర్సా సత్తిబాబు, కొర్సా శ్రీను, కొర్సా బాబురావు, మర్మం శివాజీ, మర్మం వెంకటేష్, తదితరులు భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి




చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు పూజారి సూర్యచంద్రరావు, నర్సాపురం సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, దర్శి సాంబశివరావు, అన్నెం నారాయణమూర్తి, జలకం రామకృష్ణ, గుమ్మడి శ్రీను, కొర్సా వెంకటేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సీపీఐ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

*భద్రాచలం ప్రభాతవార్త:*




భద్రాచల పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కమ్యూనిస్టు పార్లమెంట్ నియోజకవర్గానికి సిపిఐ పార్టీ తరపున గతంలో ఎంపీగా పోటీ చేసిన కుంజా శ్రీను, బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ గుండు ప్రదీప్, దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా బుధవారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు మండల మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, వీరన్న దంపతులు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచలం పొదెం వీరయ్యల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక మంగళవారం ప్రమాణ స్వీకారం జరిగింది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి బూర్గంపహాడ్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా నాలుగవసారి ఎకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. మండల ప్రెసిడెంట్‌గా దాసరి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట రమణారెడ్డి, కోశాధికారి మేడి శేషగిరి ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, కోశాధికారి బెల్లం అనిల్, గౌరవ అధ్యక్షులు మారుతీ ప్రకాష్, కన్వీనర్ పంపన రమేష్, వీరి ఆధ్వరనంయలో ప్రమాణస్వీకారం చేయబడింది. ఎన్నిక కాబడిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు మాజేటి రామకృష్ణ, భజన ప్రకాష్, నాగరాజు, నాగేంద్ర, ప్రసాద్, సభ్యులందరూ పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు ప్రారంభం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

వ్యవసాయ మార్కెట్ కమిటీ బూర్గంపహాడ్ పరిధిలోని అనుశ్రీ ఇండస్ట్రీస్ జిన్నింగు మిల్లు నందు సీసీఐ వారు పత్తి కొనుగోలను బుధవారం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండీ.అలీమ్ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసా మార్కెట్ కమిటీ, బూర్గంపహాడ్ గ్రేడ్ 3 కార్యదర్శి దుగ్గిరాల నిర్మల, సీసీఐ బయ్యర్ సంజయ్, జిన్నింగ్ మిల్ ప్రొప్రైటర్ మేడగం రామాంజి రెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## వరి కోత యంత్రం మంజూరు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(ఎస్ఈఆర్పీ), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ భద్రాద్రికొత్తగూడెం వారు మండల మహిళా సమాఖ్యకు వరి కోత యంత్రం మంజూరు చేశారని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీ.మమత, బూర్గంపహాడ్ ఏపీఎం, ఐకేపీ నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అట్టి వరి కోత యంత్రంను, ఈ ఖరీఫ్ సీజన్‌కు, లీజ్‌కు ఇవ్వడానికి మహిళా సమాఖ్య తీర్మానించడమైందని, వరి కోత యంత్రంను లీజ్‌కు తీసుకోవడానికి ఆసక్తి గల రైతులు ఈనెల 10న ఉదయం 11 గంటలకు మండల మహిళా సమాఖ్యా కార్యాలయంలో జరిగే సమావేశంకు హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో లీజ్‌కు ఇవ్వడానికి అవసరమైన విధి విధానాలు, షరతులు, అద్దె అడ్వాన్స్ వివరాలు, అగ్రిమెంట్ తదితర అంశాలపై కూలంకషంగా చర్చించి, సమావేశానికి హాజరు అయిన రైతులకు లీజ్ ఇవ్వబడును అని, అద్దె షరతులు నియమ నిబంధనల విషయంలో మహిళా సమాఖ్యలదే తుది నిర్ణయం అని తెలిపారు.

## రూ.73వేల నగదు స్వాధీనం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

బుధవారం సాయంత్రం భద్రాచలంలోని కూనవరం రోడ్డు చెక్ పోస్ట్ వద్ద భద్రాచలం ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఒక వ్యక్తి వద్ద నుండి రూ.73వేలు నగదు ఎటువంటి పత్రాలు లేకుండా ఉండడంవల్ల స్వాధీనం చేసుకున్నారు.

## పీహెచ్సీ ఎంపీ బంజరను సందర్శించిన రాష్ట్ర మాతా శిశు సంరక్షణ బృందం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

పీహెచ్సీ ఎంపీ బంజరను మంగళవారం రాష్ట్ర మతా శిశు సంరక్షణ బృందం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. జిల్లా పర్యటనలో భాగంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్నటువంటి సేవలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వివిధ గ్రామాలకు సంబందించిన గర్భిణీ స్త్రీలలో ముఖాముఖిగా వారితో గర్భిణీ స్త్రీ సేవలు, హైరిస్క్ గర్భిణీ సేవలు, ఆస్పత్రులలో కాన్పులు, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు టెన్నెలను పరిశీలించచడం జరిగింది. వారితో మాట్లాడి ప్రభుత్వ ఆస్పత్రులాలో కాన్పుల వల్ల మాతృ, శిశు మరణాల రేటును తగ్గించవచ్చును అని తెల్పడం జరిగింది. కావున ప్రజలందరూ కూడా సరైన సమయంలో గర్భిణీ నమోదు జరిగి, వద్యై సేవాలతోపాటుగా అంగన్వాడీ సేవలను కూడా పొందవల్సిందిగా కోరడమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృంద సభ్యులు డాక్టర్ అఖిల, డాక్టర్ కీర్తి, జిల్లా పీఓ ఎంసీహెచ్ డాక్టర్ చైతన్య, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.లక్ష్మీ సాహితి, డీపీఓ దుర్గా, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న రేషన్‌బియ్యం పట్టివేత

**-వాహనంతో పాటు 25 క్వింటాల బియ్యాన్ని స్వాధీన పరుచుకున్న సివిల్‌సప్లై అధికారులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ మీదుగా రేషన్‌బియ్యాన్ని అక్రమార్కులు పలు మార్గాల ద్వారా తరలిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రవైపు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారనే సమాచారంతో సివిల్‌సప్లై అధికారులు మంగళవారం అర్ధరాత్రి దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో ఏపీ35డబ్ల్యూ8313 అనే నెంబర్ గల ఒక బొలోరో వాహనాన్ని దాడి చేసి పట్టుకున్నారు. సుమారు 25 క్వింటాల రేషన్ బియ్యాన్ని వాహనాన్ని సివిల్‌సప్లై అధికారులు స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం



చింతూర్‌కు చెందిన దారా బాబూరావుతో పాటు వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ అమరమహేంద్రలపై కేసు నమోదు చేశారు. దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించిన రేషన్‌బియ్యం వాహనాన్ని భద్రాచలం జీసీసీ గోడౌన్‌కు అధికారులు తరలించారు.

**-విధులకు ఆటంకం కలిగించినందుకు ఇద్దరిపై కేసు నమోదు**

అక్రమంగా రేషన్ బియ్యాన్ని బొలోరో వాహనంపై తరలిస్తున్నారనే సమాచారం మేరకు సివిల్‌సప్లై ఆర్.ఐ బీ.శ్రీరాం దాడి చేసి వాహనాన్ని, బియ్యాన్ని కొత్తపల్లి గ్రామశివారులో అదుపులోకి తీసుకొనగా బొలోరో వాహనంలో దారా బాబురావు, డ్రైవర్ అమరమహేంద్ర వాహనంతో పాటు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించడానికి ప్రయత్నించగా ప్రభుత్వ అధికారి అయిన సివిల్‌సప్లై ఆర్.ఐ శ్రీరాంపై వారు ఇరువురు చేతులతో నెట్టేసి విధులకు ఆటంకం కలిగించారని సివిల్‌సప్లై ఆర్.ఐ దుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ఒక్క అవకాశం ఇవ్వండి... కారు గుర్తుపై ఓటేసే ఆశీర్వదించండి

## ఘన స్వాగతం పలికిన మహిళలు, గ్రామస్తులు

*ముదిగొండ,నవంబర్ 8, ప్రభాతవార్త :*

కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇవ్వాలని తద్వారా మధిర నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్ధి లింగాల కమల్‌రాజు బుధవారం పేర్కొన్నారు. ముదిగొండ



మండలంలోని యడవల్లి , లక్ష్మీపురం, మేడేపల్లి, ధనియాలగూడెం గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీరు అందించే గెలుపుతో మీ ఇంటి వాడిగా అందరికీ అండగా నిలబడతామన్నారు. ఢిల్లీ హైదరాబాద్‌రాజకీయాలతో నాకు పని లేదని మన మధిర నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. భట్టి విక్రమార్క రాజకీయాలకు రాకముందే తమ ప్రజాసేవలో



ప్రజాప్రతినిధిగా ఉన్నానని గుర్తు చేశారు. భట్టి విక్రమార్క లాగా వారసత్వ రాజకీయాలతో రాజకీయాల్లోకి రాలేదని విద్యార్ధి దశ నుండే అన్ని వర్గాల వారి కోసం పలు పోరాటాలు చేసి రాజకీయాల్లో ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. చైతన్యం కలిగిన ముదిగొండ ప్రజలు టీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, నిరంతర విద్యుత్ సరఫరా రెట్టింపు ఆసరా పెన్షన్లు లాంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు అందించి మీ అందరికి అండగా నిలిచిన కేసీఆర్‌కి కారు గర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. మళ్ళీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బీఆర్ఎస్ అని అందులో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందామాన్నరు. అభివృద్ధి సంక్షేమంలో భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కోతలు లేకుండా 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని అదే సమయంలో రైతుకలు ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపు మాటలు చెప్పే కాంగ్రెస్ వాళ్ళ మాటలను నమ్మి ఓటేస్తే మరల కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్ళమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటుగా పరిశుభ్ర వాతావరణం ఉండాలని ప్రతి గ్రామ



పంచాయితీకి ట్రాక్టర్‌ను అందించి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు సహా సీసీ రోడ్ల నిర్మాణంఇలా ఎన్నో మౌలిక సదుపాయాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంద సంఘాల నాయకులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించేందుకు లింగాల కమల్‌రాజు గ్రామానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి నాయకులతో భట్టి సమావేశం



*బోనకల్, నవంబర్ 08, ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికలలో మధిర నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు తెలుగు దేశం మద్దతు ఇవ్వాలని మల్లు భట్టి విక్రమార్క తెలుగు దేశం నాయకులను కోరారు. బుధవారం మండల కేంద్రంలో తెలుగు దేశం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి మల్లు భట్టి విక్రమార్క హాజరై తనకు మద్దుతు తెలపాలని కోరారు. తెలుగు దేశం పార్టీ కాంగ్రెస్ నాయకులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ఇరు పార్టీ నాయకులు కలిసి గ్రామాల్లో కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ వెళ్లాలని సూచించారు. అనంతరం జిల్లా కార్యదర్శి సాదినేని హనుమంతరావు మాట్లాడుతూ సాగర్ నీరు రాక మిరప తోటలు, వరి పంట, పత్తి పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయని భట్టి విక్రమార్క దృష్టికి తీసుకొచ్చారు. భట్టి వెంటనే ఎన్ఎస్‌పి అధికారులతో ఫోను ద్వారా మాట్లాడి సమసనయలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున సిపిఐ శ్రేణులు కదిలి రండి



*బోనకల్, నవంబర్ 08, ప్రభాతవార్త*

మధిర నియోజకవర్గ శాసన సభ ఎన్నికకు కాంగ్రెస్, సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయనున్న మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడి ఒప్పందానికి కట్టుబడి పోత్తులో పని చేస్తున్నామన్నారు. పొత్తులో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 9న జరిగే భట్టి నామినేషన్ కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఐ నాయకులు ఏనుగు రవికుమార్, వల్లెబోయిఎభద్రం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరిప్రియ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



*కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*

ఇల్లందులో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి బానోత్ హరిప్రియ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి 1000 మోటర్ సైకిళ్ళతో గురువారం ర్యాలీగా వెళ్లనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు తెలిపారు. కొత్తలింగాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ హరిప్రియ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ర్యాలీతోనే పార్టీ సత్తా చాటాలన్నారు. నామినేషన్‌కు మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చుయ్య, కీసర విష్ణు వర్ధన్‌రెడ్డి, వడియాల కృష్ణారెడ్డి, సామా మోహన్‌రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, కాట్రాల రాంబాబు, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, యడ్లపల్లి శేషగిరిరావు, కన్నమాల వెంకటేశ్వర్లు, కేలోత్ భాస్కర్‌నాయక్, జర్పల భగవాన్, మూడు శ్రీను పాల్గొన్నారు.

## లింగాల విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం



*చింతకాని,నవంబర్ 8, ప్రభాతవార్త :*

మధిర టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్దిగా పోటీ చేస్తున్న లింగాల కమల్‌రాజు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో జోరుగా ఇంటింటా ప్రచారం బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటేయ్యండి. సంక్షేమ అభివృద్ధిని సాధించుకుందామనే నినాధంతో ముమ్మరంగా ప్రచారం చేశారు. అదే విధంగా మండలంలో ఉన్న 26 గ్రామాలలో ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మోసగాళ్ళ మాయమాటలు నమ్మవద్దు

**-బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం**

*నేలకొండపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*

మోసగాళ్ళ కల్లబొల్లి మాయమాటలు నమ్మవద్దని, మీ కోసం పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని, డబ్బు మదంతో పాలేరు ప్రజల ఆత్మగౌరవాన్ని కొనాలని చూసే వారికి తగిన బుద్ధి చెప్పాలని పాలేరు బిఆర్ఎస్ అభ్యర్ధి కందాళ ఉపేందరరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి పైనంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపేందరరెడ్డికి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. డప్పులు వాయిద్యా లు, కోలాట బృందాలతో పూలు జల్లుతూ స్వాగతించారు. అంతకు ముందు గ్రామంలోని శివాలయంలో పూజలు చేసారు. కందాళ సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. ఉపేందరరెడ్డి మాట్లాడుతూ నేను మీ బిడ్డను ఊపిరి ఉన్నంత వరకు మీ కోసం పని చేస్తానని , బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కేసిఆర్ అమలు చేస్తున్న పధకాలను వివరించి చెప్పారు. మీరందరూ మనస్ఫూర్తిగా నన్ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల రైతుబందు కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మంగాపురం తండా సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి సర్పంచ్ మందడి రాజేష్, పట్టణ బిఆర్ఎస్ కార్య దర్శి గొలుసు రవి, వాజిద్, వెన్నబోయిన శ్రీను, వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, ఎస్‌కే. హుస్సేన్, నల్లాని మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## 25 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

*కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:*



జోగ్గూడెంలో బీఆర్ఎస్ పార్టీ నుండి 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. మాజీ ఎంపీపీ జర్పల లక్ష్మణ్‌నాయక్, హట్కర్ శంకర్‌నాయక్, జర్పల పుల్‌సింగ్ నాయక్, వార్డు మెంబర్‌లు ఇస్లావత్ సామ్య, మాలోత్ బావుసింగ్, జర్పల రాము, బి. లక్ష్మణ్‌నాయక్, జర్పల గణేష్, రవీందర్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో 25 కుటుంబాలు చేరారు .పార్టీలోకి కాంగ్రెస్ అభ్యర్ధి కోరం కనకయ్య ఆహ్వానించారు. కాగా కాంగ్రెస్‌లో చేరిన వారిలో బట్టు మురళి, అనిల్‌కుమార్, బట్టు చందర్, బట్టు వినయ్, వెంకన్న, బట్టు నవీన్, బట్టు నరేష్ తదితరులు ఉన్నారు.




# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ



లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 8 - ప్రభాతవార్త: మానవసేవయే మాధవ సేవగా భావించి ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు తమవంతు ఉడతా భక్తిగా నూతన దుస్తులు ఇచ్చామని వాసవీ క్లబ్ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ మొరిశెట్టి భవాని ప్రసాద్ అన్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాసవీ క్లబ్ కొత్తగూడెం, వాసవీ క్లబ్ వనిత విజయం కొత్తగూడెం ఆధ్వర్యంలో 115 మంది విద్యార్థులకు దీపావళి సందర్భంగా నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంపాదించిన దానిలో ఎంతోకొంత సమాజంలో ఆపన్నులకు సహాయం చేయాలనే ఆలోచనతో మొరిశెట్టి ట్రస్టు ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ ద్వారా నిరుపేద విద్యార్థులకు, ఆదివాసీలకు అన్ని వర్గాల వారికి ఏదో ఒక రూపంలో సమాయం అందిస్తున్నామని భవాని ప్రసాద్ వివరించారు. స్కూల్ హెచ్ఎం జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగూడెం క్లబ్ అధ్యక్షులు సీమకుర్తి రాజమనోహర్, వాసవీ వనిత క్లబ్ విజయం కొత్తగూడెం అధ్యక్షుడు వందనపు శ్రీలక్ష్మీ, బౌరిశెట్టి శైలజ, గుబ్బ భార్గవతి, వందనపు లక్ష్మీ, నాగేశ్వరరావు, రేపాక రాజ మనోహర్, వందనపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లితండాలో కమ్యూనిటీ పోలీసింగ్

చుంచుపల్లి, నవంబర్ 8 - ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పర్యవేక్షణలో మండలంలోని చుంచుపల్లి తండాలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చుంచుపల్లి సీఐ ఏ.పెద్దన్నకుమార్ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు చేయకుండా ఉండుట, అదే విధంగా ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, చుంచుపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులుగా మందా వెంకటేశ్వర్లు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



పంజాబ్ రాష్ట్రం లుధియానాలో నవంబర్ 4,5వ తేదీల్లో జరిగిన ఆలిండియా మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఖమ్మం జిల్లా వాసి ఏఐటీయుసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న మందా వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాతీయ సమితి సభ్యులుగా ఎన్నిక కావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచంద్ర, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పి.వెంకటయ్య, పి.నర్సింగరావు, మదురమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా జాతీయ సమితి సభ్యులు మందా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మిక సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కనీస వేతనాలు అమలుకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక చట్టాల సవరణకు ఎనిమిది గంటల పని దినాల అమలుకై ఈఎస్ఐపీఎస్ మున్సిపల్ కార్మికులకు పకడ్బందీగా అమలు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నట్లు భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాల నిర్వహణకు జాతీయ సమితి పిలుపుల్లో చురుగ్గా పాల్గొంటానని తెలిపారు.

## మోటార్ ప్యానెల్ బోర్డ్ చోరీ

**-దుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేసిన పెద్దనల్లబెల్లి సర్పంచ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సంగెం గ్రామం వద్ద గుబ్బలమంగీ వాగు ఒడ్డున లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన మోటార్ ప్యానెల్ బోర్డు బాక్స్‌ను గుర్తుతెలియని దుండగులు దొంగలించారు. దీనికి సంబంధించి స్థానిక సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు దుమ్ముగూడెం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. చోరీకు గురైన ప్యానెల్ బోర్డు విలువ సుమారు రూ.10వేలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. స్థానిక సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా చోరీకు సంబంధించిన ఇద్దరు అనుమానితులను దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## పేదల పక్షపాతి గుండాల కృష్ణ

**- జన్మదినోత్సవ వేడుకల్లో మంత్రి పువ్వాడ**

ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 8 :




నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తు పేదల పక్షపాతిగా రైతు కుటుంబంలో జన్మించిన నిస్వార్ధపరుడు గుండాల కృష్ణ (ఆర్‌జెసి) జన్మదిన వేడుకలు బుధవారం స్వర్ణభారతి విద్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎస్‌బిఐటి, ఆర్‌జెసి విద్యాసంస్థలను తీర్చిదిద్ది ఎందరో పేదలకు బాసటగా నిలచిన కృష్ణని రవాణామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అభినందించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ హోదాలో రైతుల్లో మహోన్నతునిగా నిలిచారని కొనియాడారు. అనంతరం మంత్రి కేక్ కట్‌చేసి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పనులను పరిశీలించిన రేగా, తాత మధు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఈనెల 13వ తేదీన బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పనులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఎమ్మెల్సీ తాతా మధులు పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపు 60 వేల మందికి పైగా సభకు హాజరైనందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభకు వచ్చే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఇక్కట్లు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద పెద్ద ఎత్తున జనాన్ని తరలించేందుకు నాయకులు సిద్ధమవుతున్నారన్నారు. సభకు వచ్చే ప్రజానీకానికి ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి, సలహాలు సూచనలు ఇచ్చారు.



## రేగా ప్రజలు ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించండి

**-ఎన్నికల ఇన్చార్జ్ కోనేరు చిన్ని**

సారపాక ప్రభాతవార్త:

పినపాక నియోజకవర్గంలో అభివృద్ధిని చేసి చూపించిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును ప్రజలందరూ ఆదరించి, ఆశీర్వదించి ఆఖండ మెజారిటీతో గెలిపించాలని పినపాక నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ కోనేరు చిన్న కోరారు. బుధవారం సారపాక బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని, ప్రజలందరికీ అన్నిరకాల అభివృద్ధిని చేసి చూపించిన ప్రజా పాలకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న పోడు సమస్యను రేగా కాంతారావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి ఎలాంటి ఎన్నికల లాభాపేక్ష లేకుండా నియోజకవర్గంలో 17వేల మందికి పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమ కోసం రైతుబంధు, రైతు బీమా, ఆడబిడ్డలు కలిగిన నిరుపేద తల్లిదండ్రుల బాధలు చూసిన ముఖ్యమంత్రి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. పండుటాకులకు ఆసరా పింఛన్లు అందించి వాటిని ఏడాదికొకసారి పెంచుకుంటూ పోతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 90 అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని కోనేరు స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడుపుతున్న పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రేగాను గెలిపించడం కోసం ఈనెల 13న సీఎం కేసీఆర్ బూర్గంపహాడ్ మండలంఒల ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో పాల్గొనున్నారని, ఈ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు 60వేల మందికిపైగా హాజరయ్యే అవకాశం ఉందని, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయడంతో పాటు ఈ ప్రాంత ఎమ్మెల్యే అభ్యర్థి రేగాను గెలిపించినట్లయితే ఆయనకు పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని, దీంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, బాలి శ్రీహరి, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, కోటమర్తి వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మి చైతన్య రెడ్డి, రెడ్డిపోగు రవి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్‌ను సన్మానించిన ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసాగాని

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కె.వి.రంగా కిరణ్‌ను ఓబీసీ మోర్చా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశగాని శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం భద్రాచలం బీజేపీ అభ్యర్థి కుంజ ధర్మా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా రంగా కిరణ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కుంజా ధర్మా, ఎర్రం రాజు బెహరా, జాడే దేవేంద్ర ప్రసాద్, ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, ముక్కెర కోటేశ్వరి పాల్గొన్నారు.

# అన్ని బందులను రాబందుల్లా దోచుకున్నారు

- నీతిమాలిన పొత్తులతో ప్రజల ముందుకు ఎలా వస్తారు..?
- బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్



కొత్తగూడెం, నవంబర్ 8 - ప్రభాతవార్త:
ప్రభుత్వం ప్రకటించిన దళిత బందు, బీసీ బందు లాంటి పథకాలను రాబందుల్లా దోచుకున్న అధికార పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తారని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రశ్నించారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గరిమెళ్లపాడు లక్ష్మీదేవిపల్లి, కోమటిపల్లి, నిమ్మలగూడెం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఒకవైపు పేదలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను కమీషన్లు దండుకున్న బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్ పొత్తుతో ఆశించి చివరి నిమిషంలో గెంటివేతకు గురైన సీపీఐ దిక్కులేక కాంగ్రెస్‌తో ఒక్క ఎమ్మెల్యే సీటు కోసం పొత్తు పెట్టుకుందని అన్నారు. ఇలాంటి పార్టీలకు కనీసం ఓట్లు అడిగే నైతిక హక్కు కూడా లేదని అన్నారు. కేవలం పొత్తు పేరుతో వచ్చే వాళ్లంతా స్వార్థంతో అధికార పదవుల కోసం నాయకులు అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ నేతృత్వంలో పూర్తి క్రమశిక్షణతో ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలనే మేనిఫెస్టోలో చేస్తూ నియోజకవర్గాలుగా ప్రజలకు కావాల్సిన హక్కుగా రావాల్సిన వాటిని పొందుపరుస్తూ మేనిఫెస్టో విడుదల చేసిందని అన్నారు. దళితబందు బీసీబందు పేరుతో ఎమ్మెల్యే తనయుడు చేస్తున్న అరాచకాలను విజ్ఞులైన ఓటర్లు గుర్తించి స్వచ్ఛమైన పాలన అందించే బీఎస్పీ వైపే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, ఆంజనేయ శర్మ, అనీల్, భానుమతి, ముంతాజ్‌లు పాల్గొన్నారు.




## జేవీఆర్ సీహెచ్‌పీలో అన్నదానం

కొత్తగూడెం, నవంబర్ 8 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్ సీహెచ్‌పీలో శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవాలయంలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేవీఆర్ సీహెచ్‌పీలోని ఇన్సెంటీవ్, డస్ట్ అలవెన్సు గురించి డీజీఎం సోమశేఖరరావుతో చర్చించారు. ఈ విషయంలో డీజీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కేవీ రావు, నగేష్, యశ్వంత్‌రెడ్డి, నాగేందర్‌రావు, జి.రమేష్, డి.రమేష్, జే.శ్రీను, వరప్రసాద్, ఆర్.వెంకటేశ్వరరావు, జగన్నాథరావు, లక్ష్మణరావు, క్రాంతి, యూసుబ్, మురళి, భరత్, పోషం, శ్రీను, శేఖర్‌లు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ స్వప్నాల బాటలో సాగుదాం

-పద్దం లక్ష్మణరావు

ములకలపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :




మండలంలోచి రాచన్నగూడెం పంచాయతీ కొత్త జిన్నెలగూడెంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి ఆ పార్టీ మండల నాయకులు పద్దం లక్ష్మణరావు, ఎంపీటీసీ మడకం విజయలు మాట్లాడుతూ విప్లవోద్యమంలో సమ సమాజ స్థాపనకు పోరాడి అమరులైన ఎందరో అమరవీరుల భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం కార్మికవర్గ హక్కుల కోసం అమరుల ఆశయ స్వప్నాల బాటలో సాగుదామన్నారు. 100 ఏళ్ల కమ్యూనిస్టుల ఉద్యమాల అనుభవనాలను దృష్టిలో పెట్టుకుని 55 ఏళ్ల విప్లవోద్యమంలో దొర్లిన అతివాద విధానాలను తప్పుడు ఎత్తుగడలను సరిచేసుకుని నిర్దిష్ట కర్తవ్యాలురూపొందించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పద్దం రాఘవులు, పొడియం కిరణ్, సోయం అఖిల్, పొట్టా ప్రసాద్, మడకం రమేష్, ప్రభాకర్, కృష్ణ, చలమయ్య, సుభద్ర, పద్మ, వెంకటమ్మ, మడివి శివ పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన ఐదుగురు సర్పంచ్‌లు, ఇద్దరు ఎంపీటీసీలు

- పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

జూలూరుపాడు, నవంబర్ 8 - ప్రభాతవార్త:
జూలూరుపాడు మండలంలో బుధవారం ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్, లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మాజీ ఎంపీ పొంగులేటి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైరా నియోజకవర్గ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఐదుగురు సర్పంచ్‌లు, ఇద్దరు సర్పంచ్‌లు కొమ్మినేని పాండురంగారావు, చౌడం నరసిహారావు, నున్నా రంగారావు, వేల్పుల నరసింహారావు, కొదుమూరి కోటేశ్వరరావు, గుగులోత్ ధర్మ, పణితి వెంకటేశ్వర్లు, మాడుగుల నాగరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బొర్రా రాజశేఖర్, మంగీలాల్ నాయక్, ముత్తినేని రామయ్య, దుద్దుకూరి మధుసూదన్ రావు, నర్వినేని పుల్లారావు, చింతా జగన్నాథంలు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ తరఫున రెబల్ అభ్యర్థినిగా నామినేషన్ వేస్తా

-ములకలపల్లి జడ్పీటీసీ సున్నం నాగమణి

ములకలపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :



అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున సున్నం నాగమణికి టికెట్ రాలేదని కొందరు అభిమానులు ఆక్రోశానికి గురై తెలియకుండా వాట్సాప్ గ్రూపుల్లో పార్టీ పెద్దలపై రకరకాల పోస్టులు పెట్టారని...తనను క్షమించాలని, ఎవరూ తొందరపడవద్దని ములకలపల్లి జడ్పీటీసీ సున్నం నాగమణి తన అభిమానులను వారించారు. బుధవారం మాధారంలో తన అభిమానులతో ఆమె ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సున్నం మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్రెస్ తరఫున రెబల్ అభ్యర్థినిగా నామినేషన్ వేయడం జరుగుతుందని, నా అభిమానుల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 17 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేసిన తనకు పార్టీ అన్యాయం చేసిందని, ఆస్తులు అమ్ముకుని, అనారోగ్యం పాలై పార్టీకి సేవచేసి పార్టీ బలోపేతానికి కృషిచేశానని, అలాంటి తనకు టికెట్ ఇవ్వకపోవడం పట్ల నా అభిమానులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, మీ అందరి సమక్షంలోనే గురువారం నామినేషన్ వేస్తానని ప్రకటించారు. కష్టకాలంలో ఉన్న పార్టీని ముందుకు నడిపించడంలో తనతో పాటు కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని, ఈ మధ్యకాలంలో వచ్చిన వారికి టికెట్లు ఇచ్చి తమకు అన్యాయం చేశారన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో జడ్పీటీసీ సున్నం నాగమణి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

చండ్రుగొండ, నవంబర్ 8 - ప్రభాతవార్త:



చండ్రుగొండలో బుధవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయురాలు ఇస్లావత్ రుక్మిణి, బడుగు కృష్ణవేణిలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డి పార్టీకి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, కృష్ణారెడ్డి, ఫజల్ బక్షా, అలకుంట రాందాస్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

కొత్తగూడెం, నవంబర్ 8 - ప్రభాతవార్త:



షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఎస్‌సీహెచ్‌పీఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం పట్టణం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయంలో జరిగింది. సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్, జాతీయ కమిటీ అడ్వైజర్ దయానందరావులు పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. పాలన సౌలభ్యం కోసం ఏర్పడనడ తెలంగాణ రాష్ట్రం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్లు తొలగించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఎనగంటి కృపాకర్, కొమ్ము శ్రీరాములు, రాంమూర్తి, ఎనగంటి అర్జున్‌రావు, దుర్గం లక్ష్మీ నారాయణ, సత్యం, నయనారపు సాగర్, చరణ్‌లు పాల్గొన్నారు.

## కార్మికవర్గ పోరాట రథసారథి పిట్టలను గెలిపించుకోవాలి : అన్నవరపు

ములకలపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త :



సీపీ ఎం నియోజక వర్గ అభ్యర్థి పిట్టల అర్జున్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ములకలపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన కార్మిక పోరాటాలను నడిపిస్తూ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న అర్జున్ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు పూకంటి రవికుమార్, గోపగాని లక్ష్మి నరసయ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'యూనియన్' బ్యాంకు ఖాతాలో నుంచి డబ్బులు మాయం

- దళారీ ఖాతాలో డబ్బులు మళ్లించిన బ్యాంకు అధికారులు
- మృతి చెందిన ఖాతాదారుడి అకౌంట్‌లో డబ్బులు డ్రా చేసిన వైనం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- యూనియన్ బ్యాంకులో అంతా దళారులదే హవా...
- అన్నదాతల లోన్ల మాటున వేలల్లో దోచుకుంటున్న దళారీ, బ్యాంకు అధికారులు





రుద్రంపూర్‌లో ఉన్న యూనియన్ బ్యాంకు

**చంద్రుగొండ, నవంబర్ 8, ప్రభాతవార్త**

ఏదైనా బ్యాంకులో ఖాతా ఓపెన్ చేయాలంటే అందుకు తగిన ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన పలు రకాల ఐడీ ప్రూఫ్‌లు తీసుకొని ఖాతా ఓపెన్ చేస్తారు. అదే రీతిలో ఎలాంటి అవకతవకలు లేకుండా బ్యాంకు లావాదేవీలు చేస్తారు బ్యాంకు అధికారులు. ఖాతాదారుడి నుంచి బ్యాంకు అధికారులకు ఎలాంటి అనుమానం వచ్చిన వారి అనుమానం తీరే అంతవరకు ఖాతాదారుడు నుంచి అందుకు కావాల్సిన ప్రూఫ్ చూపించుకొని మరి సేవలు అందిసానతరు. ఎందుకంటే బ్యాంకులో ఎలాంటి అవకతవకలు జరగవు. ఒకవేళ తప్పు జరిగినా ఖచ్చితంగా ఎప్పుడో ఒకప్పుడు బయటకు వస్తుంది. అందుకే ఇతర దేశాలకు వెళ్లాలన్న బ్యాంకు ఖాతాను ప్రధాన ఆధారంగా భావిసానతరు. అది అందరికీ తెలిసిన వాస్తవం. అందుకు ఖాతాదారులు తమ డబ్బులు దాచుకునేందుకు బ్యాంకులో జమ చేస్తారు. ఖాతాదారులు నమ్మకాన్ని ఓమ్ము చేసి ఖాతా నుంచి రెండు దఫాలుగా డబ్బులు మాయం చేసిన ఘటన చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి జరిగింది. కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం... చంద్రుగొండ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన దేశబోయిన రామయ్య అనే రైతు తన వ్యవసాయ లోను నిమిత్తం రుద్రంపూర్‌లో ఉన్న అప్పటి ఆంధ్రాబ్యాంకు, ప్రస్తుతం యూనియన్ బ్యాంకుగా మారిన బ్యాంకులో రామయ్య ఖాతా నంబర్ 048310100088245 నంబర్ ఓపెన్ చేశారు. ఆ బ్యాంకులో రైతుల నుంచి కమీషన్ తీసుకొని రైతు రుణాలు దళారులు సదరు బ్యాంకు అధికారుల నుంచి రుణాలు ఇప్పిసూనత ఉంటారు. ఇదే క్రమంలో రామయ్య కూడా బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకున్న రామయ్యకు 2020 సంవత్సరంలో అనారోగ్యానికి గురై పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. హైదరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో, నిమ్స్‌లో డయాలసిస్ చేయిస్తూ చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం రైతుల ఖాతాలో రైతుబంధు నిధులు మజ చేయడంతో రామయ్య అకౌంట్‌లో కూడా రైతుబంధు డబ్బులు జమ అయ్యాయి. ఇదిలా ఉండగా రామయ్య ఆరోగ్యం విషమించడంతో 27.04.2021న రామయ్య మృతి చెందాడు. కొదినద రోజుల తర్వాత రామయ్య ఖాతాకు నామిని ఆయన భార్యను, రామయ్య కొడుకు సంపత్‌ను రుద్రంపూర్ యూనియన్ బ్యాంకుకు వెళ్లి తన తండ్రి ఖాతాలో ఉన్న నగదు తమకు ఇప్పించాలని డెత్ సర్టిఫికెట్ చూపించారు. అయితే బ్యాంకు అధికారులు మీ నాన్న క్రాప్‌లోన్ ఉంది అందుకే డబ్బులు ఇవ్వడం కుదరదు పైగా ఆ లోను కట్టాలని బెదిరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుబంధు డబ్బులు క్రాప్‌లోన్లకు జమ చేయకుండా నేరుగా వారికే ఇవ్వాలని ఆదేశించినా అవేమీ తమకు సంబంధం లేదు, తమకు రుహనాఫీ అయిన తర్వాత ఇస్తామంటూ సమాధానం ఇస్తూ కాలయాపన చేసునతన్నారు. గత రెండు నెలల నుంచి ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగోలేక మరొక మారు బ్యాంకు అధికారులకు గోడు చెప్తేనైనా రైతుబంధు ఇస్తారేమోనన్న ఆశతో రామయ్య కుమారుడు పలుమార్లు బ్యాంకుకు వెళ్లి అధికారులను వేడుకోగా ప్రస్తుతం మేనేజర్ రాములు వారం క్రితం రామయ్య ఖాతా పరిశీలించగా ఖాతాలో డబ్బులు లేవని సమాధానం ఇచ్చారు. అదేంటి సార్ రూ.35 వేలు పైగా ఉన్నాయి. ఆ డబ్బులు ఎవరు తీశారు.. ఎవరి ఖాతాలోకి జమ అయ్యాయి స్టేట్‌మెంట్ ద్వారా ఇవ్వాల్సిందిగా కోరారు. సదరు మేనేజర్ రెండుసార్లు నగదు తీసినట్లు ఉంది అని తెలిపారు. ఒకసారి రూ.16 వేలు తీసినట్లు, మరోసారి రూ.13 వేలు ప్రసాద్ ఖాతాలోనికి జమ అయినట్లు, మరో రూ.6 వేలు క్రాప్‌లోన్‌కి మళ్లించారని అన్నారు. అయితే మా నాన్న గారి అకౌంట్ స్టేట్‌మెంట్ కావాలని మేనేజర్‌ను అడిగితే స్టేట్‌మెంట్ ఇవ్వడం కుదరదు కావాలంటే ఆ ప్రసాద్‌తో సెటిల్‌మెంట్ చేసుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు. సంపత్ చేసేదేమీ లేక చంద్రుగొండ ప్రభాతవార్త రిపోర్టర్ ముందు తమకు జరిగిన అన్యాయాన్ని వెళ్లబోసుకున్నాడు. 'ప్రభాతవార్త' తనదైన స్టైల్‌లో స్టింగ్ ఆపరేషన్ చేయగా యూనియన్ బ్యాంకులో జరుగుతున్న అవకతవకలను వెలుగులోకి తెచ్చారు. రామయ్య ఖాతా నుంచి డబ్బులు ఎవరు డ్రా చేశారు.. ఎవరు అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫార్మర్ చేశారు. స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిందిగా గట్టిగా నిలదీయడంతో ప్రస్తుతం మేనేజర్ నీళ్లు నములుతూ నేను కాదు నాకంటే ముందు ఉన్న బ్యాంకు అధికారులు డబ్బులు బదలాయింపు చేసి తప్పు చేసిన మాట వాస్తవమే అంటూ ప్రసాద్ దగ్గర నుంచి డబ్బులు ఇప్పిస్తాం అని స్టేట్‌మెంట్ ఇవ్వకుండా సమయం గడుపుతున్నారు. మీరు స్టేట్‌మెంట్ ఇస్తే తప్పు చేసిన అధికారులపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరుగుతుంది లేని పక్షంలో మీపై కూడా కేసు నమోదు చేస్తానంటూ సంపత్ తెలపడంతో చేసేదేమీ లేక మేనేజర్ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో అందులో ఆశ్చర్యకరమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మొదటగా 1.1.2021న రామయ్య బ్యాంకు ఖాతా నుంచి సెల్ఫ్‌గా డబ్బులు తీసుకున్నట్లు ఉంది. అయితే ఆ రోజున రామయ్య డయాలసిస్ చేసుకుంటూ హైదరాబాద్‌లో ప్రభుత్వ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. అందుకు ఆధారం అక్కడ వైద్యులు అందించిన డాక్టర్ రిపోర్టు అన్నట్లుగా కొద్ది నెలలు చికిత్స పొందిన రామయ్య 27.4.2021న మృతి చెందాడు. ఇదిలా ఉండగా రామయ్య ఖాతా నుంచి 7.7.2022న జి.ప్రసాద్ అకౌంట్ నంబర్ 048310100037375 నంబర్‌కు రూ.13 వేలు నగదును బ్యాంకు అధికారులు ఓచర్ ద్వారానా లేక చెక్ ద్వారాను బదిలీ చేసినట్లు ఉంది. చనిపోయిన వ్యకినత ఖాతా నుంచి డబ్బులు ఎలా తీశారు అన్న ప్రశ్నకు అక్కడే ఉన్న కమిషన్ దళారులు బహిరంగంగానే చెప్పుకొస్తున్నారు. అప్పుడు బ్యాంకు అధికారులు ప్రసాద్ అనే వ్యక్తి ఒక్కటై డబ్బులు డ్రా చేసినారంటూ తెలిపారు. ప్రసాద్ అనే వ్యక్తి ఇదే కాదు ఇదే తరహాలో మరికొన్ని అవకతవకలుచేడంతో ప్రసాద్ తండ్రి వాళ్లందరికీ సెటిల్‌మెంట్ చేసినట్లు ఆ దళారులు చెప్పుకొస్తున్నారు. అసలు దళారీ వ్యవస్థపై అధ్యయనం చేయగా చంద్రుగొండ మండలంలో సుమారు పది మందికి పైగా బ్యాంకుల్లో లోన్లు ఇప్పిస్తామంటూ మండలంలో పలు గ్రామాల్లో రైతుల అవసరాలను ఆసరా చేసుకొని బ్యాంకు అధికారులు తెలుసు పట్టా పాస్‌బుక్ ఉంటే చాలు మీకు లోన్ ఇప్పిస్తామంటూ నమ్మబలికి వారి వద్ద నుంచి రైతుల అవసరాన్ని బట్టి మూడు నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తూ అందులోనే వీరితో పాటు బ్యాంకు అధికారులకు కొంత ఇస్తూ దళారులు జేబులు నింపుకుంటున్నట్లు వారే తెలపడం గమనార్హం. యూనియన్ బ్యాంకులో రైతులు నేరుగా వెళ్తే రుణాలు రావు. అదే దళారీ ద్వారా వెళ్తే ఇట్లనే ఇస్తారు. అంటే ఆ బ్యాంకులో దళారులకు ఎంత ప్రాముఖ్యత బ్యాంకు అధికారులు ఇస్తున్నారు అర్థమవుతుంది. ప్రసాద్ ఇక్కడే ఇన్ని అవకతవకలు చేస్తే మిగిలిన దళారులు ఏ స్థాయిలో బ్యాంకులోనే అమాయక రైతుల ఖాతాల నుంచి నిధులు డ్రా చేశారు. అప్పటి అధికారుల హయాంలో రుణాలు ఖాతాలు పరిశీలిస్తే మరిన్ని బయటికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దళారులపై అదే విధంగా వారికి సహకరించిన ఇతర శాఖల నుంచి దళారుల ఖాతాలోకి డబ్బులు మళ్లించిన బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబీకులకు డబ్బులు చెల్లించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు. లేనియెడల బ్యాంకు అధికారులపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేస్తామన్నారు.

**- మా నాన్న ఖాతాలో డబ్బులు మాయం చేశారు : సంపత్, మృతుడి కుమారుడు**



మా నాన్నకు ప్రసాద్ అనే దళారి రుద్రంపూర్ యూ నియన్ బ్యాంకులో లోన్ ఇప్పిస్తానంటూ 2018లో కొంత ఇప్పించినట్లు తెలిపారు. ఆ సమయంలో బ్యాంకు పాస్‌బుక్ ప్రసాద్ వద్దనే ఉంచుకోవడంతో లోను ఎంత ఇచ్చారో ఏమో తెలియక పోగా అది ఇప్పుడు లక్షకు పైగా ఉన్నట్లు తెలుస్తుంది. మా నాన్న మృతి చెందిన తర్వాత డెత్ సర్టిఫికెట్ తీసుకొని బ్యాంకు వద్దకు వెళ్లి తమకు రైతు బందు డబ్బులు ఇవ్వాల్సిందిగా కోరగా మీ నాన్న గ్రౌండ్‌లోన్ ఉన్నందున నగదు ఇవ్వడం కుదరదు అని బ్యాంకు అధికారులు మా నాన్న లేకుండానే రూ.16 వేలు ఎలా డ్రా చేశారు. మా నాన్న మరణించాడు అని చెప్పిన సంవత్సరం తర్వాత కూడా ప్రసాద్ అకౌంట్‌కి రూ.13 వేలు ఎలా బదిలీ చేశారు. అదే నామిని కానీ కుటుంబ సభ్యులు అడిగితే క్రాప్ లోన్ నుంచి ఇవ్వడం కుదరదు అన్న బ్యాంకు అధికారులు మా ప్రమేయం లేకుండా డబ్బులు ఎలా డ్రా చేశారు. అలానే వేరే అకౌంట్‌కి ఎలా బదిలీ చేశారు. ప్రసాద్, బ్యాంకు అధికారులు కలిసి మా నాన్న ఖాతాలో ఉన్న డబ్బులు కాజేశారు. ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొని తమ రైతుబంధు డబ్బులు తమకు ఇప్పించాలని కోరుతున్నారు.

**- ఇదే విషయంపై యూనియన్ బ్యాంకు మేనేజర్ రాములును వివరణ కోరగా...**

గతంలో ఉన్న మేనేజర్ హయాంలో అవకతవకలు జరిగాయి అన్నది వాస్తవమే. దానికి నాకు ఎటువంటి సంబంధం లేదు. ప్రస్తుతం అయితే బ్యాంకులో ఎలాంటి అవకతవకలు జరగకుండా సేవలు అందిసునతన్నాం అంటూ వివరణ ఇచ్చారు.

## పినపాకలో రెండు నామినేషన్లు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 8 ః**



ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ జరుగుతుంది. పినపాక నియోజకవర్గంలో బుధవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. విద్యార్థుల రాజకీయ పార్టీ(వీఆర్‌పీ) తరుపున గుగులోతు రమేష్, స్వతంత్ర్య అభ్యర్థిగా కొడెం వెంకటేశ్వర్లు నామినేషన్ పత్రాలు మణుగూరు తహసీల్దార్ కారానయలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌కు అందజేశారు. ఈ నెల 10 వరకు నామినేషన్ల ప్రక్రియ జరగనుండగా ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు పినపాక నియోజవర్గం మణుగూరు కేంద్రంలో రిటర్నింగ్ అధికారి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. మణుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సంప్రదించి నామినేషన్‌కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు పినపాక నియోజ్కకవర్గంలో ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయం

**-బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షం**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 8 ః**



అన్ని వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి పదేళ్లలో చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజలందరూ సీఎం కేసీఆర్ వెంట ఉన్నారని ఆయన ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని అన్నారు. ఖచ్చితంగా 100 సీట్లకు పైగా గెలుస్తామని పని చేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. తొలుత పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఏడూళ్ల బయ్యారం పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటి హబ్ ఉద్యోగులకు ఓటు హక్కుపై కలెక్టర్ అవగాహన

ఖమ్మం,నవంబర్ 8, ప్రభాతవార్త ః భారతరాజ్యాంగం ప్రతి పౌరునికి కల్పించిన ప్రాథమిక హక్కు ఓటు హక్కు అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఐటీ హబ్‌లో జరిగిన స్వీప్ కార్యక్రమంలో పాల్గొని ఐటి ఉద్యోగులకు ఓటు ప్రాధాన్యత సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఓటు హక్కు అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అని పౌరులు తమను ఎవ్వరు పరిపాలించాలో, వారు ఏలా పరిపాలించబడతారో చెప్పడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. ఓటు వేయగల సామర్థ్యం అనేది ఒక హక్కు మాత్రమే కాదు, బాధ్యత అని ఎందుకంటే ఇది పౌరులందరి వాణిని వినిపించేలా వారి ప్రయోజనాలకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించేలా చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటు విలువైన ఆయుదమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, ఈ దిశగా చర్చ జరగాలని, కుటుంబీకులు , ఇరుగు పొరుగు, స్నేహితులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందని అన్నారు. ప్రజల చేత ప్రజల కొరకు పనిచేసే ప్రజా ప్రభుత్వమే ప్రజాస్వామ్యమని ఆయన తెలిపారు. ఓటు





హక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరు సమానమని, అందరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికీ సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగం ప్రకారం ఉంటాయని ఆయన అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా..? లేదా..? ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని , ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలో ఉందో... తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయాలన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధృవీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోబాల ప్రభావం లేకుండా స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికలలో ధన, ప్రలోబాలు ఏవైనా దృష్టికి వస్తే సివిజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదులో ఫిర్యాదుదారు ఫోన్ నెంబర్, వివరాలు లేకుండా ఫిర్యాదు చేయవచ్చున్నన్నారు. ఫిర్యాదుకు 20నిమిషాల్లో అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని, 100 నిమిషాల్లో చర్యలు చేపట్టకపోతే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేరుకుంటుందని, సీ విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు జవాబుదారీతనం వహిస్తారని ఆయన అన్నారు. డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రైవేట్ ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి10తర్వాత ప్రచారం తదితర వాటిపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. యువత ఓటు తప్పనిసరిగా వేయాలని, ఓటు వేసి సామాజిక బాధ్యతను ఎప్పటికి మరువకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఐటీ ఉద్యోగులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె శ్రీరామ్, ఐటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం ఓటుహక్కు వినియోగంపై సెల్ఫీపాయింట్లు ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 8 - ప్రభాతవార్త: నూరుశాతం ఓటుహక్కు వినియోగంపై పార్కులు, బస్టాండ్‌లు, ప్రజారద్దీ ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఓటుహక్కు వినియోగంపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించి ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఓటుహక్కు వినియోగంపై పెద్ద ఎత్తున




అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , అందులో భాగంగానే రద్దీ ప్రాంతాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జూనియర్ డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంజనీరింగ్, వైద్య కళాశాలల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ తక్కువ జరిగిన కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగంపై కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలని డీపీఆర్‌వోకు సూచించారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారిసిబ్బందికి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి అందరూ ఓటుహక్కు వినియోగించాలని చెప్పారు. వారివారి శాఖల పరిధిలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీపీఆర్‌వో శ్రీనివాస్, స్వీప్ నోడల్ అధికారి త్రినాథ్ బాబు, ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య, డీసీవో వెంకటేశ్వర్లు, ఆడిట్ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, సీపీవో శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, న్యాయబద్ద ఓటింగ్‌కు కృషి చేయాలి

**అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్**

ఖమ్మం,నవంబర్ 8, ప్రభాతవార్త ః ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, న్యాయబద్ద ఓటింగ్‌కు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ బుధవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ధాన్య కొనుగోలు కేంద్ర బాధ్యులకు ఓటర్ హెల్ప్‌లైన్, సి విజిల్ యాప్‌లపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ధాన్య కొనుగోలు కేంద్ర బాధ్యులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటర్ హెల్ప్‌లైన్, సి విజిల్ యాప్‌లపై అవగాహన పొందాలన్నారు. ధాన్యం అమ్మడానికి వచ్చే రైతులు, రైతుల సంబంధికులు, లోడింగ్ హమాలీల ఓటు ఎక్కడ ఉంది... ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌లో పరిశీలించి వారికి వివరించాలన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు వేసేలా చైతన్యం తేవాలన్నారు. ఎన్నికల అక్రమాలకు, ఎన్నికల నియమావళి ఉల్లంఘనల సంబంద ఫిర్యాదులు



సి విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు. ప్రింటర్ పేరు, పబ్లిషర్ పేరు, ఎన్ని ప్రతులు తదితర వివరాలు లేని కరపత్రాలు, పోస్టర్లు, దేవాలయం, మసీదు, చర్చిల్లో ప్రచారం, డబ్బు, మద్యం, బహుమతులు , చీరెలు, కుక్కర్లు, గడియారాలు తదితర ఉచితాల పంపిణీ, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం, ఎన్నికల ప్రచార సందర్భంగా తక్షణ హామీలు ఇవ్వడం, ప్రచార సమయం దాటిన తర్వాత ప్రచారం తదితర ఫిర్యాదులన్నీ సి విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సి విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదుదారు వివరాలు తెలుపకుండా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఫిర్యాదు చేసిన 5నిమిషాల్లో క్షేత్ర పరిశీలనకు అధికారిని పంపడం, 15నిమిషాలలోపు అధికారులు సంఘటనా స్థలికి చేరుకోవడం, 10నిమిషాలలో క్షేత్ర అధికారులు విచారించి. నివేదిక అందజేయడం, 50నిమిషాల్లో సంబంధిత ఆర్వోకి చర్యలకు



చేరడం, 100నిమిషాలలోపు ఫిర్యాదుపై చర్యలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నైతికతతో ఓటు వేయడం సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఓటర్ హెల్ప్‌లైన్, సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేయడం, వాటిని వాడడం పైన జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు మదన్‌గోపాల్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.






## డిసెంబర్ నెలాఖరుకల్లా పాఠశాలల మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**- పనుల ప్రగతిని స్వయంగా పరిశీలిస్తాను**

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 8 - ప్రభాతవార్త: మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాలల మరమ్మతు పనులను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో అధికారులతో పనుల ప్రగతిపై సమీక్షించారు. ప్రతీ పాఠశాలను తానే తనిఖీ చేస్తానని, పనుల్లో నాణ్యతలేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలు పచ్చని చెట్లు, లాన్‌తో ఆహ్లాదకరంగా ఉండాలని అన్నారు. మండలాల వారీగా పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్ పనులు నత్తనడకన జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారి, ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈవోలు పాల్గొన్నారు.



## వెంకట నర్సింహాచారికి గౌరవ డాక్టరేట్

**సరస్వతి పుత్రునికి దక్కిన ఫలితం**

ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 8, ప్రభాతవార్త ః సరస్వతి పుత్రునికి ఫలితం దక్కింది. చదువులోనే కాదు... తను నమ్ముకున్న సిద్ధాంతంలోనూ అవార్డులు రివార్డులు వరుగెత్తుకుంటూ వస్తున్నాయి. నగరానికి చెందిన రిటైర్డ్ హెడ్మాస్టర్, జ్యోతిష్య బ్రహ్మ చిట్టోజు వెంకట నర్సింహాచారికి జ్యోతిష్యంలో గౌరవ డాక్టరేట్ లభించింది. ఢిల్లీ ఫరీదాబాద్‌లోని మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ వారు వెంకట నర్సింహాచారికి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. గత 20సంవత్సరాలుగా జ్యోతిష్యంలో వాస్తులో విశేష సేవలు అందించినందుకు గాను ఈ డాక్టరేట్‌ను అందించారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామం లో జన్మించిన చిట్టోజు వెంకటనర్సింహ చారి హిందీ ఉపాధ్యాయుడిగా, హెడ్మాస్టర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసి పలు పురస్కారాలు అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా రాష్ట్ర జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారాలు పొందిన వెంకటనర్సింహాచారి జ్యోతిష్యంలో మూడు అవార్డులు, వాస్తులో రెండు అవార్డులు, నాలుగు బిరుదులతో గౌరవాన్ని పొందారు. గౌరవ డాక్టరేట్ పొందిన వెంకటనర్సింహాచారిని డాక్టర్ చక్రిస్ స్కూల్ కరస్పాండెంట్ సిహెచ్ చక్రధర్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. తమ పాఠశాల చైర్మన్ వెంకట నర్సింహాచారికి గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల చక్రిస్ స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.






## ప్రభుత్వ విప్ రేగా ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 8 :**



మణుగూరు మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మూడో సారి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలని వేదపండితులు, మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పూజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 8 :**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఎంజీపీటీబీసీడబ్ల్యూ హాస్టల్ నందు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాంప్రసాద్, సుమా, రవి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 8 :**



మణుగూరు మున్సిపాలిటీలో బుధవారం సుందరయ్యనగర్, వినాయకనగర్ గ్రామాలకు చెందిన 20 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎడ్ల శ్రీనివాస్, రుద్ర వెంకట్, దుర్గా భవానీ, కన్న, ధనలక్ష్మి, సాయి, నాగమణి, వెంకటలక్ష్మి, సుమా, శ్రావణి, యాకూబీ, కరీష్మ, జుబేదా, సీతా, లలిత, రమేష్, బానుసాయి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దళిత భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 8 :**

మణుగూరు మండలంలోని మల్లెపల్లి, ఎగ్గడిగూడెం, పద్మగూడెం గ్రామాలకు చెందిన దళితులు మణుగూరు ఓసీ ఇళ్లు, భూమి కోల్పోయి నిర్వాసితులుగా మారారు. ఆయా గ్రామాల దళిత భూ నిర్వాసితులు బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాసమల్ల సాగర్, పవన్‌కళ్యాన్, క్రాంతి కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటు వేయండి

**విజయం మనదే.. ప్రజలంతా**

**మనవెంటనే**

**ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**పినపాక, నవంబర్ 08, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ ప్రభుత్వం అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలే తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రావడానికి ముఖ్య భూమిక పోషిస్తాయని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పినపాక అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ప్రజలంతా మనవైపే ఉన్నారని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కార్యకర్తలకు రేగా పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన ఇ.బయ్యారం, జానంపేట పంచాయతీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌కు చెందిన సుమారు 80 కుటుంబాలు జానం పేట నుండి, 60కుటుంబాలు ఇ.బయ్యారం నుండి బిఆర్ఎస్‌లో చేరారు. వారికి రేగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపిన బిఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. ప్రజలు అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపిపి గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘం చైర్మన్ రవి శేఖర్ వర్మ, షేక్ జహంగీర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసుబాబు, బుల్లిబాబు, బెడద సురేందర్, రాయల సత్యనారాయణ, గాండ్ల ఆశోక్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాట్లు పూర్తి

**ఎంపిడీఓ చంద్రశేఖర్**

**పినపాక, నవంబర్ 08, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో పోలింగ్ కేంద్రాలను పోలింగ్ బూత్‌లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద టాయిలెట్స్, విద్యుత్, మంచినీటి సౌకర్యం అదేవిధంగా పోలింగ్ బూత్‌కు 200 మీటర్ల దూరం వరకు ముగ్గులు వేయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో పోలీసు బందోబస్తు ఎంత దూరం చేయాలనే అంశాల ఏర్పాట్లను తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్, గిరిధర్‌వార్లు, పోలీసులతో చర్చించామని తెలిపారు. ఎన్నికల రోజు పోలింగ్‌కి వచ్చే పోలింగ్ అధికారులకు ఎలాంటి సమస్యలు లేకుండా, ఓటు హక్కు వినియోగించుకునే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామపెద్దలకు, రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించామన్నారు. పోలింగ్ బూత్‌ల దగ్గర ఎలాంటి సమస్యలు ఉన్నా ముందస్తుగా పినపాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లి అధికారుల ఆదేశాల మేరకు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రాబోయే శాసన సభ ఎన్నికల సమయంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## తుమ్మల విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ శ్రేణుల రోడ్‌షో

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని ఆకాంక్షిస్తూ స్థానిక 25, 26వ డివిజన్‌లలో తుమ్మల రోడ్డు షో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన బ్రదర్స్, సారధ్యంలో రామాలయం గుడి, రజక వీధి, బ్రాహ్మణ బజార్, రిక్షా బజార్, చర్చి రోడ్డు, వెంకటగిరి రోడ్డు, సుగ్గల వారి తోటలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కర్ణాటక తరహాలో కళ్యాణ లక్ష్మి పథకం కింద మహిళలకు నగదుతో పాటు తులం బంగారం గ్యాస్ సిలిండర్, మహిళలకు నెలకు రూ.2,500, చౌక దుకాణాలతో గ్యారంటీ పథకాలలో ఆరు రకాల రేషన్ సరుకులు ఇచ్చే పథకాలు గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ ఇంచార్జ్ తుంబూరు రామిరెడ్డి, 26వ డివిజన్ ఇంచార్జ్ రమేష్, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానకొండ రాధా కిషోర్, 25వ డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, డివిజన్ కార్యదర్శి నాగెశెట్టి రాధాకృష్ణ, బీసీ సెల్ నాయకులు బండారు శ్రీను, అనిశెట్టి గిరి, రాకొండే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాయం సమక్షంలో సిపిఎం సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

**పినపాక, నవంబర్ 08, ప్రభాతవార్త**



పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో పాండురంగాపురం సర్పంచ్ ఈసంభవతి, పలువురు వార్డు సభ్యులు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరితో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 120 కుటుంబాలు హస్తం పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులకు పాయం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. సింగిరెడ్డిపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ రామారావుతో పాటు మరో 40 కుటుంబాలు పాయం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం పాయం మాట్లాడుతూ అద్భుతమైన పథకాలకు కాంగ్రెస్ మరో 22 రోజుల్లో శ్రీకారం కట్టబోతుందన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి బొందల గడ్డగా మార్చి ఘనత కేసీఆర్ కుటుంబానిదే అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు అడవిని తలపిస్తున్నాయన్నారు. అమలు కాని పథకాలు పెట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం, జానంపేట ఎంపిటిసి హరీష్, పొట్లపల్లి సర్పంచ్ కల్యాణి, ఉప సర్పంచ్ కస్తూరి లింగయ్య, ఉడుముల లక్ష్మారెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి వెంకట రెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, కోర్స ఆనంద్, తోలెం అర్జున్, పొనుగోటి చందర్‌రావు, కంది జయభారత రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు

**- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి**

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 8 :**



తెలంగాణ రాష్ట్ర పిసిసి ప్రచార కమిటీ కోచైర్మన్ పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో భారీ ఎత్తున చేరికలు జరిగాయి. అధికార బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక బుధవారం శ్రీనివాసరెడ్డి నివాసానికి మూకుమ్మడిగా తరలివచ్చిన వారికి మెడలో కండువాలు వేసి స్వాగతించారు. తిరుమలాయపాలెం ఎంపిపి బోడ మంగీలాల్, వెదుళ్లచెరువు ఎంపిటిసి శాంతిమోహన్, తాళ్ళచెరువు ఎంపిటిసి చుంచు వెంకటేశ్వర్లు, మహ్మదాపురం ఎంపిటిసి ఇస్లావత్ భద్రం, సోలిపురం, తిప్పారెడ్డిగూడెం సర్పంచ్‌లు జ్యోతి, జయమ్మలు కాంగ్రెస్ గూటికి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా వుంటానని ఎవరూ కూడా భయపడవద్దని ఏ ఆపద వచ్చిన నేనున్నానని భరోసా కల్పించారు.

## మానుకోటలో కొనసాగుతున్న నామినేషన్‌లు





మహబూబాబాద్, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ నియోజకవర్గంలో నామినేషన్‌ల పర్వం కొనసాగుతుంది. ఇందులో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ భూక్య మురళీనాయక్,



బిఆర్ఎస్ పార్టీ నుండి మానుకోట పట్టణానికి చెందిన బానోత్ శంకర్‌నాయక్, సిపిఐ(ఎంఎల్) పార్టీ నుండి మానుకోట పట్టణానికి చెందిన బట్టు భీనమ్మ, బిజెపి పార్టీ నుండి హుస్సేన్‌నాయక్ సతీమణి జమున నామినేషన్‌లు దాఖలు చేశారు. మొత్తంగా బుధవారం ఒక్కరోజే 4నామినేషన్‌లు దాఖలు అయ్యాయి.

## భీమా చేయండి.. ధీమాగా ఉండండి

**-ఒక్క గంటలో డెత్‌క్లైమ్ చెక్కు అందజేత**

**-ఎస్‌బియం వెంకటేశ్వర్లు**

మహబూబాబాద్, నవంబర్8, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు జీవితభీమా చేసి ధీమాగా ఉండాలని మహబూబాబాద్ జీవితభీమా సంస్థ(ఎల్.ఐ.సి) కార్యాలయ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సంస్థలో పాలసీ తీసుకొని అకాల మరణం చెందిన వ్యక్తి మోరం శ్రీను డెత్‌క్లైమ్‌కు సంబందించిన ఫారాలు కార్యాలయంలో అందజేసిన ఒక్క గంటలోనే చెక్కును నామినిగా ఉన్న తన భార్య మోరం సరోజకు అందజేశారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ.. ప్రతి యెటా సంపాదనలో కొంత వెనకేసుకొని ఎల్ఐసి పాలసీని తీసుకున్నామని మా ఎజెంట్ వెంకటరమణారెడ్డి క్రమంతప్పకుండా ప్రతి యెటా వచ్చి పాలసీ డబ్బులను తీసుకొని రశీదు ఇచ్చేవారని తెలిపారు. కట్టుకుంటూ వచ్చామన్నారు. నా భర్త శ్రీను అకాల మరణం చెందడంతో బాధలో ఉన్న నాకు ఎల్ఐసి వారు నా కుటుంబానికి అండగా ఉండి పాలసీకి సంబందించిన డెత్‌క్లైమ్ చెక్కును అందజేసినందున ఎజెంట్‌కు, ఎల్ఐసి సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాలసీ తీసుకొని దానిని క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. మార్కెట్‌లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ సంస్థలు పాలసీలు



కట్టించుకోవడం వరకే అని తదుపరి పాలసీ దారునికి ప్రమాధం సంభవించిన సమయంలో డబ్బులు చెల్లించకుండా డెత్‌క్లైమ్‌లను తిరస్కరించిన అనేక కంపెనీలు ఉన్నాయన్నారు. అన్ని సంస్థలతో పోల్చుకుంటే జీవితభీమా సంస్థ భారతదేశంలో డేత్‌క్లైమ్‌లు చెల్లించడంలో మొదటిస్థానంలో ఉందని గర్వంగా చెప్పుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మంతుబాబు, లాల్‌సింగ్, మంగ్య, శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని ఆదరిస్తే రాష్ట్రంలో డబుల్‌ఇంజన్ సర్కార్: హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరిస్తే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉంటూ డబుల్ ఇంజన్‌సర్కార్ కొనసాగుతుందని తద్వారా రాష్ట్రం అభివృద్ది పథంలో దూసుకపోతుందని బిజెపి మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్ధి జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నడివాడ, చోక్లతండా, రేగడితండా గ్రామపంచాయతీలలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. రాష్ట్రంలో పలు పథకాలకు నిధులు కేటాయిస్తే వాటిని తప్పుదోవ పట్టించి తామే మొత్తం ఖర్చు చేస్తున్నట్లు బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో లేరని రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం



ఖాయం అన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిద్దార్ధరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నవీన్‌నాయుడు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, సతీష్, సురేష్, రాంబాబు, కిరణ్, లాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



మహబూబాబాద్ రూరల్, నవంబర్8, ప్రభాతవార్త

సమాజంలో విద్యార్ధిని విద్యార్థులు చెడుమార్గాలవైపు ఆలోచన చేయకుండా భవిష్యత్తుపై దృష్టిసారించాలని బదిలీపై వెళ్లిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకట్రామనర్సయ్య, గురునందరావు, నరేష్‌కుమార్, సంజీవలు అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా తోటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్ధిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు గురునందరావు పాఠశాల అభివృద్ధికై రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, గైరబోయిన ఉప్పలయ్య, సతీష్‌కుమార్, సోహేన్, సోమేశ్వర్, తిరుపతి, మల్లారెడ్డి, శోభారాణి, యూసీ్ఫ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, శ్రీధర్, వనజ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కురవి, నవంబర్8, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని మండలంలోని మొద్దులగూడెం కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు. బుధవారం పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి రాంచంద్రునాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.

## విశ్వరూప మహసభను జయప్రదం చేయండి

గార్ల, నవంబర్8 ప్రభాతవార్త:

మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఈనెల11న హైదరాబాద్‌లో ఎస్సి రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని జరిగే మాదిగ, మాల ఉపకులాల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల ఇన్‌చార్జ్ పోలపాక ఎల్లయ్య కోరారు. బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. విశ్వరూప మహసభలకు ప్రధానమంత్రి మోది ముఖ్య అతిధిగా హజరుకానున్నారని తెలిపారు. మాదిగ, మాలుపకులాల చట్టబద్దతపై ఐక్యంగా పోరాడాలని, అత్యధిక సంఖ్యలో మహసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి వెంకన్న మాదిగ, కొమర రమేష్‌మాదిగ, సీనియర్ నాయకులు గిన్నారపు సీతారాములు, గిన్నారపు మురళి తారకరామారావు, ఉదయ్‌భాస్కర్, తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరికకు తరలిన నేతలు

గార్ల, నవంబర్8 ప్రభాతవార్త:

జడ్పిటిసి, అధికార బిఆర్ఎస్ పార్టి నుండి సర్పంచులు, ఎంపిటిసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మలిదశ తెలంగాణ ఉద్యమనాయకులు సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో కాంగ్రెస్‌పార్టిలో చేరికకు భారిసంఖ్యలో వివిధ వాహనాలలో ఖమ్మం బయలు దేరివెళ్ళారు. ఖమ్మం పొంగులేటి సొంతనివాసంలో వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో 500లకు పైగా కోరంకనకయ్య సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టి కండువా కల్పి పార్టిలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టిలోకి చేరినవారిలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, 8మంది సొసైటి డైరక్టర్లు, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ముల్కనూరు సర్పంచ్ వట్టం జానకిరాణి, బిఆర్ఎన్‌తండా సర్పంచ్ బాణోత్ ప్రవలిక, పెద్ద, చిన్నకిష్టాపురం సర్పంచులు గంగావత్ కుంతీ, రుక్మిణి, సీతంపేట సర్పంచ్ బాణోత్ లావణ్య, ఎంపిటిసీలు మన్నేపల్లి సుగుణాదేవి, భట్టు నాగరాజు, వార్డు సభ్యులు సుమారు 60మంది, మాజీసర్పంచులు, కాంగ్రెస్‌పార్టి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని నెహ్రుసెంటర్‌లో భాణాసంచా కాల్చి సంబురాలు చేశారు. .




## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఇల్లందు,అర్బన్,నవంబర8, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవలని ఓటు హక్కు మనకు కలిపించిన రాజ్యంగ హక్కు అని ఈ హక్కును సద్వినియోగం చేసుకోవాల్సి అవసరం ఉందని పట్టణంలో ఐకేపీ,ఆగన్‌వాడీ టీచర్లతో బుధవారం ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భం తహశీల్దార్ రవి,ఎంపీడీ



బాలరాజులు మాట్లాడుతూ, ఓటు అక్షరాస్యతను పెంపోందిస్తుందన్నారు. మీతో పాటు మీ చుట్టు ప్రక్కల ఉన్నవారికి ఓటు విలువను తెలియజేయాలన్నారు.ఇదిఇలా ఉండగప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్ధులకు ఓటు పై కళాజాత అధ్వర్యంలో ఆట,పాటలతో అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ,ఎన్.ఎన్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసీర్ రాజు,ఐకేపీ ఏపీఎం దుర్గారావు,శేఖర్,బిందుశ్రీ, కిరణ్‌కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు దమ్మాలపాటి రాజీనామా ?

ఇల్లందు,అర్బన్,నవంబర8, ప్రభాతవార్త:



మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు,అయన అనుచర కౌన్సిలర్ రాజీనామా చేసేందుకు సిద్దమయ్యారు.గత కొంతకాలంగా ఎమ్మెల్యే హరిప్రియ వర్సెస్ చైర్మన్‌గా కొనసాగుతుంది.అయన తోపాటు అయన వెంట ఉన్న కౌన్సిలర్లకు విలువను ఇవ్వక పోగా కనీసం ప్రజాప్రతినిధులంఅనే మాట కుడా పట్టించకోవటం లేదన్నారు.పార్టీ అదికారిక కార్యాక్రమలకు సైతం సరైన సమాచారం ఇవ్వకుండా పార్టీలోని తమ కిందిస్థాయి నాయకులకుఅప్పగించటం జరిగిందన్నారు.ఇన్ని అవమానాలు భరిస్తు ఈ పార్టీలో ఉండాల్సిన అవసరం లేదన్నారు.పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి చేరేందుకు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది.

## నేడు హరిప్రియ నామినేషన్‌కు రండి



ఇల్లందు,అర్బన్,నవంబర8, ప్రభాతవార్త:

నేడు జరిగే ఎమ్మెల్యే,ఇల్లందు అభ్యర్ధి హరిప్రియ నామినేషన్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలోపాల్గొనాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యాదర్శి ఖమ్మపాటి రేణుక,వైఎస్ ఎంపీపీ ప్రమోద్‌లు పిలుపునిచ్చారు.బుధవారం మండల ఎన్నికల కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ,రెండో సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న హరిప్రియ గెలుపు కోసం మనమంత కష్టపడి పనిచేయాల్సి అవసరం ఉందన్నారు.ఈ మేరకు భారీ సంఖ్యలో నామినేషన్ కార్యక్రమంలో ఆపాల్గొని బిఆర్ఎస్ సత్తా చాటాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

# కుటుంబసభ్యులతో కలిసి జారె నామినేషన్ దాఖలు

**దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త) :**
అశ్వారావుపేట నియోజక వర్గ కాంగ్రెసన పార్టీ అభ్యర్థిగా గండుగులపల్లి గ్రామానికి చెందిన జారె ఆదినారాయణ కు బిఫారమ్ ఇచ్చి ఆ పార్టీ టిక్కెట్ ఖరారు చేసిన తర్వాత మండల హెడ్ క్వార్టర్ లో పంచాయితీ వార్డు సభ్యులు పగడాల రాంబాబు, రాజిన రాంబాబు, ఇస్లావత్ మంగమ్మ తో పాటుగా 50 కుటుంబాలకు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జారె తొలుత శివాలయంలో, సాయిబాబా మందిర్‌లో పూజలు జరిపి ప్రచారం మొదలు పెట్టారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుల ను పలకరిస్తూ తమ మద్దతును కోరుతూ ప్రచారం చేశారు. మాజీ యంపిపి పానుగంటి సత్యం, మాజీ సర్పంచ్ అత్తులూరి



వెంకటరామారావులను తమతో సహకరించాలని, పార్టీకోసం పనిచేయాలని కాంగ్రెస్ కండువాలతో ఆహ్వానించి కోరారు. అనంతరం ఈ రోజు దశమి తిది మంచిగా తన పేరుతో ఉన్నందున జారె తన కుటుంబ సభ్యులతో కలిసి అశ్వారావుపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తన మొదటి నామినేషన్ సెట్ ను అందించారు. ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సాదా సీదాగా తన దైన శైలిలో కుటుంభసభ్యులతో కలిసి వెళ్ళారు. మొత్తం బుధవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో మండల నాయకులు ఆలపాటి ప్రసాద్, రావు గంగాధరరావు,, యరగొర్ల రాధాకృష్ణ, కె.వి.సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, చామర్తి గోపిశాస్త్రి, రొయ్యల కుమార్, సాయిల నర్సి, పోతినేని శ్రీరామ వెంకటరావు, కొయ్యల అమ్మతరావు, కొర్సా సాగర్, పర్వతనేని ప్రసాద్, ఈశ్వర్, వసుమర్తి పెద్దబాబు, గట్ల సర్వేశ్వరరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, చక్రాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేసినందుకే బిఆర్ఎస్ పార్టీలోకి

### 13న కెసిఆర్ సమక్షంలో
### 10వేలమందితో చేరికకు తాటి సిద్ధం

**దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త) :**
తనకు అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశచూపించి తనను నమ్మించి నట్టేట ముంచినందుకే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలోకి చేరడానికి నిర్ణయించుకున్నానని, తన రాజకీయ భవిష్యత్ తో ఉన్నస్థాయి నాయకులు ఆటలాడుకుంటున్నారని మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు. అత్యవసరంగా ఐదుమండలాల ముఖ్య కార్యకర్తలు తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేశారు. తాటి మాట్లాడుతూ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 13వతేదీన దమ్మపేట లో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్న నేపద్యంలో ఆయన సమక్షంలోనే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళనున్నట్లు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ



సభ్యత్వానికి తాను రాజీనామా చేశానని ప్రకటించారు. మొత్తంగా తనను కావాలనుకొని కార్యకర్తలు, అనుచరులు, ముఖ్యనాయకులు అందరి అభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు ఎంఎల్ఏ గా చేసిన అనుభవం తనకు ఉందని, ఆ అనుభవంతో పార్టీ ఏదైనా సేవచేయాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. మొత్తం 10 వేలమంది కార్యకర్తలు తనతో ముందుకు రావడానికి సిద్దంగా ఉన్నారని, ఇక్కడ తన సత్తా ఏమిటో కొందరు కళ్ళుండి చూడలేని బడా నాయకులకు చూపిస్తానని శపదం చేశారు. తాటి వెంకటేశ్వర్లుని కాదన్నందుకు ప్రజలు ఎటువంటి తీర్పు ను ఇవ్వబోతున్నారో డిల్లీ నాయకులకు తెలియ జేస్తానన్నారు. కార్యక్రమంలో తాటి అనుచరులు మురహరి రాంబాబు, పొట్టారా జులు, చెరుకూరి రవి, సంకా కృపాకర్, పెద్దారపు నాగరాజు, రామకృష్ణ, బూరుగుపల్లి కృష్ణారావు, అజీమ్, ఇనపనూరి రాంబాబు, సత్తిబాబు, ముస్తఫా, రామారావు, చాపా చలమారావు, పానుగంటి రాంబాబు పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్: తాటి

**అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):**
దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మధ్య తాను ఉండలేక కాంగ్రెస్ పార్టీకి రాజీనా మా చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మీడియా సమావేశంలో పిసిసి అధ్యక్షులు రేవం త్‌రెడ్డిపై తాటి తీవ్ర విమర్శలు గుప్పించారు. 2014 నుండి చూస్తే కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ గడ్డు పరిస్తితులు ఉన్నాయని తాను ఇక్కడ వైఎస్ ఆర్‌సిపి ఎమ్మెల్యేగా గెలిచి బిఆర్ఎస్‌లో జాయిన్ కావడం జరిగిందన్నారు. కాగా రెండేళ్ళ క్రితం తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీతక్క తదితరుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారని, పార్టీలో చేరిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషిచేశానని ఎన్నికల ప్రచారాల్లో కూడా పాల్గొన్నానని అన్నారు. తనకు పార్టీ టికెట్ ఇస్తానని నమ్మించి మోసం చేశారని, తనకు ఇవ్వక పోయినా పర్వాలేదు కాని ఎప్పటి నుండో టికెట్ కోసం ఆశిస్తున్న, నాకంటే సీనియర్‌లు అయిన సున్నం నాగమణి, వగ్గెల పూజాలను కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఎటువంటి అనుభ వం లేని వారికి టికెట్ ఇవ్వడం బాధాకరంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి కార్పొరేట్ స్థాయిలో రాజకీయ వ్యాపారం చేసే వారితో చీకటి ఒప్పం దం కుదుర్చుకున్నారని ఆరోపించారు. పొంగులేటి వ్యాపార రాజకీయం చేస్తున్నారని, ఆనాడు వీళ్ళ పరిస్తితిని చూసే ముఖ్యమంత్రి కెసిఆర్ 2018



ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయాన్ని వ్యాపారంగా చేసే పెద్ద ముఠా తయారైందని దీనికి రేవంత్ రెడ్డి బాస్ అని ఆరోపించారు. ఇదే క్రమంలో రేవంత్ రెడ్డి మీడియాను దుర్భాషలాడిన ఓ వీడియోను ప్రదర్శించి ఆయన తీరును తీవ్రంగా ఖండిస్తు న్నట్లు తెలిపారు. ఇలాంటి దిగజారుడు రాజకీయంచేసే వారి మధ్య తాను ఉండలేక తాను తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు.

## నాలుగు నామినేషన్‌లు దాఖలు

**అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):**
సాధారణ ఎన్నికల నేపధ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ స్థానానికి ఆరో రోజు బుధవారం నాలుగు నామినేషన్‌లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారె ఆదినారాయణ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్‌.ఓ పి రాంబాబుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆదాబ్ పార్టీ నుండి వాసం పోలయ్య, ఎలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ తరపున పద్దం వెంకటరమణ, గోద్వాన దండకారణ్య పార్టీ తరపున ఊకే రవి నామినేషన్ పత్రాలను అందజేశారు. బుధవారం నాలుగు









నామినేషన్‌లు దాఖలు కాగా మొత్తం మీద 9 మంది అభ్యర్థులకు గాను 10 నామినేషన్‌లు దాఖలు కాబడినట్లు ఆర్‌ఓ తెలిపారు.




## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**దమ్మపేట ఏజెన్సీ, నవంబర్ 8, (ప్రభాతవార్త):**
స్థానిక వాసవి క్లబ్‌లో దమ్మపేట ప్రెస్‌క్లబ్ సమావేశం చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు అ ధ్యక్షతన బుదవారం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రిలు మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరులకు రూ 10 వేలు గౌవర వేతనం అందించాలని, అలాగే జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ సంస్థలలో ఉచిత విద్య, ఆస్పత్రులలో ఆరోగ్య భీమా, ఇన్సూరెన్స్ పథకాలవంటివి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జర్నలిస్టులకు ఇంటి స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టాలని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టులపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడవద్దని, జర్నలిస్టుల భద్రత ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యలపై పోరాడి వారి సమస్యలు పరిష్కరించే ఏ రాజకీయ పార్టీకి అయినా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల రాంబాబు, సత్తిబాబు, వినోద్, వెంకటేశ్వరరావు, శంకర్, శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు.

## హైద్రాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభకు రండి

**దమ్మపేట, నవంబర్ 8 (ప్రభాతవార్త):**
ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మండలం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇంచార్జి కొలికపోగు వెంకటేశ్వరరావు, కొలికపోగు కాంతారావులు పిలుపునిచ్చారు. బుధవారం రాచూరుపల్లి, లచ్చాపురం ఎస్సీ కాలనీలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 29ఏళ్ళుగా ఉద్యమం జరుగుతున్నప్పటికి రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారం వచ్చాక వర్గీకరణచేయకుండా మాదిగలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయల పుల్లారావు, రావూరి వీరయ్య, కోట కన్నారావు, ఇస్రం నాగేశ్వరరావు, బింగ్లి కొర్రయ్య, బాలయ్య, కొర్రయ్య, అంజి, నర్సయ్య, చందు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని కుదుములపాడు గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం అయింది. జోరుగా పడిన వాన ప్రభావానికి ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మ పగిలిపోవడంతో దానిపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కింద పడిపోయింది. ఉదయం సమాచారం అందుకున్న విద్యుత్‌శాఖ ట్రాన్స్‌ఫార్మర్ పునరుద్ధరణ పనులు చేపట్టారు.



## బిజెపికి భూక్యా ప్రసాద్ రాజీనామా

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 8 (ప్రభాతవార్త):**
భారతీయ జనతాపార్టీకి డాక్టర్ భూక్యా ప్రసాదరావు రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బిజెపి, జనసేన పొత్తులో భాగంగా పేట సీటు జనసేన అభ్యర్థికి కేటాయించిన నేపథ్యంలో ఆయన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో బిజెపి సభ్యత్వానికి, నియోజకవర్గ బిజెపి ఇంచార్జి పదవికి, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధ పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి ఆయన లేఖ పంపించారు.



## నేడు సున్నం నాగమణి నామినేషన్

**అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):**



కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఫామ్ రాకపోయిన ప్పటికి నియోజ కవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల కార్యకర్తలు ఆదేశాలకు అనుగుణంగా గురువారం మద్యాహ్నం 2గంటలకు నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు.

# అయ్యప్ప స్వామికి అభిషేకాలు





**కారేపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త :**
సింగరేణి మండల కేంద్రంలోని సాయిబాబా మందిరం ప్రక్కన అయ్యప్ప పీఠం వద్ద స్వామివారికి 2వ బుధవారం సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. గురుస్వాములు గొడుగు శ్రీనివాస్, కేశగాని బాలకృష్ణ, బోళ్ళ కుమారస్వామి,జంగ వెంకటేశ్వర్లు, దానబోయిన సమ్మయ్యల ఆధ్వర్యంలో ఈ అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని ముందుగా స్వామివారికి పళ్ళరసాలతో పంచామృత అభిషేకం చేశారు.

**– అభిషేకాలు వాటి ఫలితాలు...**

అయ్యప్ప స్వామి అభిషేకానంతరం వచ్చిన భక్తులకు అభిషేకం యొక్క ప్రాధాన్యం, వాటి యొక్క ఫలితాల గూర్చి గురుస్వాములు వివరించారు. పాలాభిషేకం యశోవృద్ధి, పెరుగాభిషక్త్రం వంశవృద్ధి కలుగుతుందని, కొబ్బరినీరాభిషేకం మంచిబుద్ధి ప్రసాదిస్తుందని, సత్పంతానం తేనాభిషేకం సిరిసంపదలు, తరగని ఐశ్వర్యం కలుగుతాయని, చెరుకురసం శాస్త్రజ్ఞాన వృద్ధి కావిస్తుందని, పంచామృతాభిషేకం(పాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచదార) దీర్ఘాయుస్సు లభిస్తుందని, శుద్దోదక స్నానం (మంచినీటితో అభిషేకం), రెండూ అశ్వమేద యాగఫలం ప్రసాదిస్థాయని, కుంభజల (కలశజలం) మానసిక శాంతిని ఆచంచలమైన భక్తిభావం మనస్సులో స్థిరమౌతాయని, ఆవునెయ్యితో అభిషేకం ఇహాపర సౌఖ్యాలు, ఐశ్వర్యాభివృద్ధి, మోక్షప్రాప్తి లభిస్తుందని, గంథంతో అభిషేకం పుత్రలాభం, స్వర్గబోగాలు లభిస్తాయని, భస్మంతో అభిషేకం మహాపాపాలు నాశనం, పన్నీరుతో అభిషేకం మనోబలాన్నిస్తుందని, పచ్చకర్పూరుంతో అభిషేకం ఋుణబాధ విముక్తి కలుగుతుందని, శంఖం నీటితో అభిషేకం రోగవిముక్తి, ఆరోగ్యాభివృద్ధి సహస్రధారనీటితో అభిషేకం ధనలాభం, ఫలాలతో అభిషేకం (ముక్కలుగా కోసి లేక రసం తీసి) వ్యవసాయాభివృద్ధి, శతృవులపై విజయం, శుద్దాన్నం (కొద్దిగా నెయ్యి వేసి వండిన అన్నం) అని తెలిపారు.




## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**కారేపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త :**
నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని కాంగ్రెస్ మండల నాయకుడు నాగండ్ల జగన్ బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని సితారాంపురంలో ఆయన మాట్లాడుతూ..... టీఆర్ఎస్ పార్టీ రూ. 400లకే గ్యాస్ ఇస్తామని తెలపడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. గత 4సంవత్సరాలుగా ప్రజల ఇబ్బందులు టీఆర్ఎస్‌కు తెలియదా అని ఎద్దేవా చేశారు. 9సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన సీఎం ఇంతకాలం ఎందుకు గ్యాస్‌ను ఆ ధరకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంలో ఏదో ఒకటి మేనిఫెస్టోలో చేర్చాలి... కాబట్టి కాంగ్రెస్ ప్రకటించిన గ్యాస్ సిలిండర్ పథకాన్ని మక్కీకి మక్కీగా పక్కాగా కాఫీ కొట్టి మేనిఫెస్టోలో చేర్చారని దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా అధికారిని కలిసిన మత్స్యకారులు

### ఎన్నికల తర్వాత సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ

**కారేపల్లి,నవంబర్ 8, ప్రభాతవార్త :**
మత్స్యకార సొసైటీ సభ్యులమైన మమ్మల్ని సొసైటీ నుండి తొలగించారని తెలుపుతూ తమను తిరిగి సొసైటీలోకి చేర్చుకోవాలని కోరుతూ మండల పరిధిలోని గేటు కారేపల్లి రామకృష్ణాపురం పరిసర ప్రాంతాలలోని చెరువులు, కుంటలకు చెందిన మత్స్యకారులు జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్ష/డు తురక నారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం జిల్లా మత్స్యశాఖ ఏడి ఆంజనేయులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు తురక నారాయణ మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో సింగరేణి మండల తహాశీల్దార్‌కు తమ సమస్యను లిఖితపూర్వకంగా విన్నవించామని, త్వరగా తమ సొసైటీ సభ్యులుగా చేర్చుకోవాలని కోరామన్నారు. చెరువులే జీవనాధారంగా బ్రతుకున్న తమకు చెరువుల్లో సభ్యత్వం లేకపోవడంతో జీవనం దుబ్బరంగా మారిందని త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రస్తుతానికి చర్యలు తీసుకోలేమని ఎలక్షన్ ముగిసిన వెంటనే ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని



పూర్తి స్ధాయిలో సమస్యను పరిష్కరించాలని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రెడ్డిఓయిన చిన్న వెంకన్న, పిట్టల సత్యనారాయణ, కారేపల్లి, పేరుపల్లి, మత్స్య సొసైటీ అధ్యక్షులు తురక సాంబయ్య ఇప్పటికీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నార

## బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక



**కారేపల్లి,నవంబర్ 8, ప్రభాతవార్త :**
కారేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రస్తుత సొసైటీ డైరెక్టర్ తోటకూరి రాంబాబు బుధవారం ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయంలో వైరా కాంగ్రెస్ పార్టీ అబ్యర్ధి మాలోత్ రాందాస్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌లతో కలిసి ఎమ్మెల్యే భట్టి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా భటివ్ట విక్రమార్క రాంబాబుకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీలో తనకు సరైన ఆదరణ లభించని కారణంగా తాను మనస్ధాపానికి గురైనట్లు, అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6గ్యారంటీ లు నచ్చి తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగండ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపుతా

### మదన్‌లాల్ ప్రచారానికి నీరాజనం

**కారేపల్లి,నవంబర్ 8, ప్రభాతవార్త :**
నియోజకవర్గ అబివృద్ధి ప్రధాన ఏజెండా అని స్ధానిక సమస్యల పరిష్కారమే తన అభిమతమని, తనను నమ్మిన వారికి ఏ కష్టం





రానీయనని వైరా నియోకవర్గ బీఆర్ఎస్ అభ్యర్ధి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ బుధవారం పేర్కొన్నారు. కారేపల్లి మండలంలో ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌తో కలిసి ప్రచారం చేశారు. గుంపెళ్ళగూడెం నుండి ప్రారంభించిన ప్రచారం చెన్నంగులగడ్డ, పేరుపల్లి, జమాళ్ళపల్లి, మల్లన్నగూడెం, రావోజీతండా, తులిశ్యాతండా, భీక్యాతండా, సూర్యతండా, సండాళ్ళగూడెం, అస్పాయిగూడెం, గుట్టకిందిగుంపు, భాగ్యనగర్‌తండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మదన్‌లాల్ ప్రచారాన్ని జనం నీరాజనం పలికారు. ఊరి పొలిమేరలోనే మేళతాళలతో ఎదురేగి ఊరేగింపు గ్రామాలోకి తోడుకొచ్చారు. మహిళలు మదన్‌లాల్‌కు హారతులు పట్టారు. ఈ సందర్బంగా మదన్‌లాల్ మాట్లాడుతూ.... గత ఎన్నికలలో ఓడినా మీ వెంటే ఉండి ప్రజా సేవా చేసినట్లు తెలిపారు. నిబద్ధతతో రాజకీయాలలోకి వచ్చానన్నారు. వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మాట్లాడుతూ.... ఆంధ్ర వలసన పాలనలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను విద్వంసంకు గురైందని, నిధులు కాజేసీ తెలంగాణను వెనకబాటు పట్టించారని తెలిపారు. అలాంటి తెలంగాణను సుభిక్షం చేయటానికి సీఎం కేసీఆర్ భగరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేయటం ద్వారా బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చెద్దామని, మరిన్ని సంక్షేమ ఫలాలు అనుభవిద్దామన్నారు. కాంగ్రెస్ చెప్పుతున్న నంగనాచి కబుర్లు వినే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ఎంపీపీ జడల వసంత, ధర్మసోత్ శంకర్, ధారావత్ అచ్చమ్మ, సర్పంచులు గుగులోత్ రాములు, అజ్మీర నాగేశ్వరరావు, బానోత్ పద్మ,



అజ్మీర అరుణ, జర్పుల శాంతి, ఎట్టి రజనీ, రామారావు, ఇస్లావత్ సుజాత, బన్సీలాల్, సొసైటీ ఉపాధ్యక్షులు ధారావత్ మంగీలాల్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల కో ఆప్షన్ ఎండీ హనీఫ్, ఉప సర్పంచులు బుడిగ ప్రభాకర్, మూతి కోటేశ్వరరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, నాయకులు తోటకూరి పిచ్చయ్య, హన్మకొండ రమేష్, భాగం నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, పుట్టా నాగేశ్వరరావు, జడల వెంకటేశ్వర్లు, ఎస్‌కె గౌసుద్దీన్, గౌస్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్‌లో చేరికలు



**వైరా,నవంబర్08,ప్రభాతవార్త:**
వైరా మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు సర్పంచ్‌లు, ఎంపిటిసి, మాజీ ఎంపిటిసిలు, పలువురు పార్టీ నాయకులు కాంగ్రేస్ పార్టీలో చేరారు. వైరాలో నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర ఎన్నికల కమిటీ చచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధి మాలోతు రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పి చేర్చుకున్నారు. అనంతరం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు నచ్చి పార్టీలో చేరామని తెలిపారు.

## రాందాస్‌కు బిఫామ్ అందజేత

**వైరా,నవంబర్08,ప్రభాతవార్త:**
వైరా నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధి మాలోతు రాందాస్‌నాయక్‌కు జిల్లా పార్టీ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో రాందాస్‌నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటనర్సిరెడ్డి, మచ్చా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



# సొంత గూటికి చేరిన పసుమర్తి

### చందర్‌రావు ఆధ్వర్యంలో

### కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..





కల్లూరు, నవంబర్ 08, ప్రభాతవార్త

కల్లూరు మెయిన్ సెంటర్ సమీపంలోని బ్రిక్స్ ఫ్యాక్టరీలో పసుమర్తి చందర్‌రావు ఆధ్వర్యంలో మండల స్థాయి నాయకులు, జట్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయితీ సర్పంచ్‌లతో కలిసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా బుధవారం ప్రకటించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో స్వర్గీయ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కాలం నాటి నుండి నేటి వరకు అభివృద్ధి చేసింది తుమ్మల నాగేశ్వరరావేనని, తుమ్మల అనుచరులు గాను కొనసాగుతూ, ప్రజలతో సత్సంబంధాలతో ప్రజలను కలుపుకుంటూ, వారి బాగోగులు చూసుకుంటూ, నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటున్నామని, మేము కాంగ్రెస్ పార్టీ సిపాయిల్లా పనిచేస్తామని, రేపటి నుండి బూత్ కమిటీలు నిర్వహించి ప్రతి గ్రామంలో ఏజెంట్లను తయారుచేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి నామినేషన్‌కు స్వచ్ఛందంగా రావాలని, వర్గబేధం లేకుండా పార్టీ విజయానికి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోటు సత్యం, ఏనుగు సత్యంబాబు, ఎస్‌కె. ఇబ్రహీం, భాగం ప్రభాకర్ చౌదరి, ఎస్‌కె. ఉస్మాన్, దారా రంగా (కాంగ్రెస్ రంగా), నల్లగట్ల పుల్లయ్య, మైనార్టి సెల్ జిల్లా జనరల్ సెక్రటరి ఎస్‌కె. బాజి, బైర్ల కాంతారావు, కాసుమళ్ళ పురుషోత్తం, తురాబలి, యాకుబ్, లక్కినేని రమేష్, మంగపతి, తోట గురు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



సత్తుపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, నియోజవకర్గ కాంగ్రెస్ తొలి మహిళా అభ్యర్థి డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్‌ల సమక్షంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దయానంద్, రాఘమయిలు రేవంత్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మనందరి కుటుంబం అని, ఎటువంటి రాజకీయ బేధాలు లేకుండా అందరిని కలుపుకొని పోతామని అన్నారు. అందరి సహకారంతో ఎన్నికలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాఘమయి దయానంద్ గెలిపించుకొని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేద్దామని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. మా కుటుంబాన్ని నమ్మి ఎమ్మెల్యే టికెట్టు కేటాయించిన జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ఈ సందర్భంగా మట్టా రాఘమయి దయానంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖులు కొత్తూరు ప్రభాకరరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మోరిశెట్టి సాంబశివగుప్తా, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం



సత్తుపల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బి. గంగారం గ్రామంలోని గాంధీనగరం ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని గంగారం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. అవినాష్ విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. ఆయనతో పాటు హాస్పిటల్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫెడ్ చైర్మన్ పూజలు



సత్తుపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త:

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌పార్టీ అధినేత , సీఎం కేసీఆర్ మూడవసారి విజ యం సాధించాలని తెలంగాణ రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి భద్రా చలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రంలో ప్రజా రంజక పాలన అందిస్తూ ప్రజలు మెచ్చుకునే విధంగా పాలన అందిస్తున్న సీఎం కేసీఆర్‌ని మూడవ సారి ప్రజలు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన రాములవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయిల్‌ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డితో పాటు అశ్వారావుపేట ఫామాయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## మట్టాకు ఘన స్వాగతం పలికిన పెద్దకోరుకొండి గ్రామస్థులు



కల్లూరు, నవంబర్ 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన 400 కుటుంబాలు మాదిరాజు అన్నంరాజు ఆధ్వర్యంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా దయానంద్ రాగమయి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ పెద్దకోరుకొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాదిరాజు అన్నంరాజు నివాసంలో బుధవారం మట్టా సమక్షంలో వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెంట్రల్ బలగాలతో గ్రామాలలో ప్లాగ్ మార్చ్

ముదిగొండ,నవంబర్ 8, ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో మండలంలో వివాదాస్పదమైన గ్రామాలలో సెంట్రర్ పోర్స్ వారితో ఖమ్మం జిల్లా కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆదేశ్యాల మేరకు ముదిగొండ పోలీసు వారు ప్రశాంతత వాతావరణ ఎన్నికలు నిర్వహించుటకు ప్లాగ్ మార్చ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఏసీపి రవి, సీఐ రాజిరెడ్డి, ఎస్సై నరేష్, 50మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



పెనుబల్లి రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రామచంద్ర బంజర్, పెనుబల్లి గ్రామాలో బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి మల్లెల శ్రీనివాసరావు, మండల నాయకులు వంగా గిరిజాపతిరావు, వేముల బాబు రావు, వేముల నర్సింహారావులు గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ మానిఫెస్టో పొందుపరిచిన కరపత్రాలను అందిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యదర్శి మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం పాటు పడే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్రను గెలిపించాలని, ఆయన గెలుపుతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## రాఘమయి నామినేషన్‌కు భారీగా తరలిరండి

పెనుబల్లి రూరల్, నవంబర్ 08, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా. మట్టా రాఘమయి దయానంద్ గురువారం నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని కాంగ్రెస్ మండల నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు బుధవారం పిలుపునిచ్చారు. ఆయన మండలంలోని కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు చరవాణి ద్వారా విషయాన్ని తెలియజేసి నేడు జరగనున్న నామినేషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ ప్రక్రియ విజయవంతమయ్యేలా చూడాలని ఆయన కోరారు.

## నేడు న్యాయ సేవల దినోత్సవం

తల్లాడ, నవంబర్ 08, ప్రభాతవార్త

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నూతనకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉదయం గం. 10.00 లకు న్యాయ సేవల ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ న్యాయమూర్తి అబ్దుల్ జావేద్‌పాషా హాజరై అవగాహన కల్పిస్తారని అందరు సకాలంలో హాజరవ్వాలని ఆయన కోరారు.

## నర్సింగ్ కళాశాలలో నప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం

సత్తుపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త:



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఇంచార్జి ప్రిన్సిపల్ కెవి. జ్యోష్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 60 సీట్లు ఉండగా, ఎంసెట్‌లో ఎలిజిబుల్ పర్సన్స్ 38 భర్తీ అవగా, 22 సీట్లు మిగిలి ఉన్నాయని ఎంసెట్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు. ఈనెల 8వ తేదీ నుండి 12-11-2023, సాంయత్రం 4. గంటలలోగా దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి సమయం అని ప్రిన్సిపల్ తెలిపారు.



## ఇందిరమ్మ పాలన కావాలా, దోపిడీ దొంగల పాలన కావాలా : పొంగులేటి



*నేలకొండపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త):* ఇందిరమ్మ పాలన కావాలా, దోపిడీ దొంగల పాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ పాలన కావాలంటే మీరందరూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన చెప్పారు. బుధవారం రాత్రి భైరవునిపల్లి, అజయ్‌తండా, చెరువుమాధారం గ్రామాలలో ఆయన విస్తృతంగా ఎన్నికల పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. డప్పులు, కోలాట బృందాలతో పూలు జల్లుతూ స్వాగతించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఒక్క కల్వకుంట్ల కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందని ఆయన విమర్శించారు. రెండు సార్లు రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు మాయమాటలు, వాగ్దానాలు ఇచ్చాడే తప్ప ఏఒక్కటి నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. కేసీఆర్ దగ్గర మాటలు తప్ప చేతలు లేవని ఆయన ఆయన అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కుంగిపోయిన డ్యాములు కట్టిన అధికారులను కనీసం ప్రశ్నించడం లేదని ఆయన అన్నారు. బిజెపి నాయకులు మీటింగ్‌లలో తప్ప ఆధారాలతో దొరికినా మౌనం వహిస్తున్నారని ఆయన చెప్పారు. బిజెపి, బిఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం అన్నారు. ధనిక రాష్ట్రాన్ని సిఎం కేసిఆర్ రూ.5లక్షల కోట్ల అప్పులలోకి తీసుకుపోయాడని ఆయన అన్నారు. కేసిఆర్ డబ్బులు వెదజల్లి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాడని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, నేలకొండపల్లి, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, రేగూరి వాసవి, చెరువుమాధారం సర్పంచ్ ఈవూరి సుజాత, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, చెరువు స్వర్ణ, వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, ముత్తినేని వీరయ్య, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, యెనికె జానకిరామయ్య, కడియాల నరేష్, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, గోళ్ళ శ్రీనివాసరావు, తేజావత్ శివాజీ, ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



*నేలకొండపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త):* పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో బుధవారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు మాజీ వార్డు మెంబర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో స్థానిక గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ రాజపుత్ర శ్రీనివాససింగ్, మాజీ వార్డు మెంబర్‌లు కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, మన్నె రవి తదితరులు ఉన్నారు.

## కందాళ నామినేషన్ దాఖలు




*ఖమ్మం రూరల్, నవంబర్ 08, (ప్రభాతవార్త)* పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఖమ్మం సాయి గణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలోని నివాసం నుంచి బయలుదేరి మారెమ్మ



తల్లి దేవాయలం దర్శించుకున్నారు. అనంతరం ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, జడ్పి వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, 60 డివిజన్ కార్పొరేటర్



నిరంజన్, కందాళ దీపిక, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నేలపట్ల సర్పంచ్
### 50 సిపిఎం కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



*ఖమ్మం రూరల్/కూసుమంచి, నవంబర్ 08, (ప్రభాతవార్త)* కూసుమంచి మండలంలోని నేలపట్ల సిపిఎం సర్పంచ్ రెంటాల ధనమ్మ ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఆమెతో పాటు మాజీ ఎంపిటిసి, వార్డు సభ్యులు సహా 50 కుటుంబాల వారు కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం వారికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్



రెడ్డి నేలపట్ల నేలపట్లలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రెండు పర్యాయాల బిఆర్ఎస్ పాలన నచ్చక శ్రీనన్న వెంట నిలిచిన అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఇంకా కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ ఎంపిటిసి రెంటాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, వార్డు సభ్యులదు వార వీరభద్రం, నీటి సంఘం చైర్మన్ నూకల బాబు, తుడుం కోటయ్య, ప్రభాకర్‌రావు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి జూపల్లి గోపాలరావు, నాయకులు హఫీరుద్దీన్, జొన్నలగడ్డ రవి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేస్తున్న రాష్ట్రప్రభుత్వం

*తిరుమలాయపాలెం, నవంబర్ 8, (ప్రభాతవార్త) :* రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ఓటు ద్వారా బుద్ది చెబుతామని తెలంగాణ మాదిగ జెఏసీ నియోజకవర్గ ఇన్‌చార్జి కిన్నెర ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. మాదిగలకు తాము ఏం చేస్తామో... స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతనే మాదిగ కమ్యూనిటీని ఓట్లు అడగాలన్నారు. బుధవారం తిరుమలాయపాలెంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నేడు జరుగుతున్న ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మాదిగలకు స్పష్టమైన హామీలు ఇచ్చిన తర్వాతనే మాదిగ వాడల్లోకి ప్రవేశించి వారిని ఓట్లు అడగాలన్నారు. నియోజకవర్గంలో 34వేలకు పైగా ఉన్న మాదిగ ఓటర్లను చైతన్య పరుస్తూ నియోకవర్గ వ్యాప్తంగా మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తూ, త్వరలో తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామనితెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రవీందర్, తరుణ్, మహేష్, వినయ్, వేణు/, గోపి, ప్రేమ్‌చందర్, రోహిత్, అర్జున్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి



*తిరుమలాయపాలెం, నవంబర్ 8, (ప్రభాతవార్త) :* తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 10న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఏసీపీ బస్వరెడ్డి బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు, తెట్టెలపాడు గ్రామాల్లో ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీపీ బస్వరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల కవాతు నిర్వహించారు. స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించారు. గ్రామాల్లో ఏలాంటి రాజకీయ వత్తిళ్ళకు బెదిరింపులకు ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని ఆయనే కోరారు. ఎన్నికల సమయంలో పలు గ్రామాల్లో ఘర్షణలు చోటు చేసుకునే ప్రాంతాల్లో పోలీస్ కవాతు నిర్వహిస్తున్నామని, దీనివల్ల ప్రజల్లో చైతన్యం వస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్మీ పోలీసులు కూసుమంచి సీఐ జితేందర్‌రెడ్డి, తిరుమలాయపాలెం ఎస్సై వరాల శ్రీనివాస్ పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నామినేషన్

*ఖమ్మం రూరల్, నవంబర్ 08, (ప్రభాతవార్త)* పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. గురువారం ఉదయం 10.30 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా ఆర్టీసీ కాలనీ నుంచి కాల్వొడ్డు వరకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా వెళ్లి రూరల్ తహసీల్దార్ కార్యాలంలో ఆర్‌ఓ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థిగా సిపిఐ మద్దతుతో నామినేషన్ పత్రాలు దాఖలు



చేయనున్నారు. పాలేరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగులేటి శ్రీనన్న నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి కోరారు.

# ఖమ్మం చరిత్రలో ఇన్ని నిధులు ఎప్పుడైనా వచ్చాయా

- గడిచిన 75 ఏళ్లలో నగరం ఇంత అభివృద్ధి ఏ పార్టీలు కూడా చేయలేదు
-మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా
-ఖమ్మం బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగరం 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో సారధి నగర్‌లో ఆత్మీయ సమ్మేళనం, 26వ డివిజన్ చర్చ్ కాంపౌండ్ నందు మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, ప్రసంగించారు. ఖమ్మం నియోజకవర్గ చరిత్రలో ఏనాడైన మంత్రి



పదవి వచ్చిందా, ఇంత అభివృద్ధి జరిగిందా అని మంత్రి పువ్వాడ అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండటం వల్లే నేడు రూ.2500 కోట్లు తీసుకురాగలిగినం అన్నారు. గడిచిన 75 ఏళ్లలో నగరం ఇంత అభివృద్ధి ఏ పార్టీలు కూడా చేయలేదని, కేవలం రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసమే వాడుకున్నారు అన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక సబ్బండ వర్గాల ప్రజల కోసం, ప్రజా అవసరాల కోసం అనేక వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. గడచిన 10 ఏళ్లలో ఖమ్మం స్వరూపమే మారిపోయిందని, ఇక్కడ జరిగిన అభివృద్ధి ఇతర నగరాలకు మార్గదర్శ కంగా నిలిచిందన్నారు. కానీ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఇదంత నేనే చేశాను అని ప్రజలకు నిస్సుగ్గుగా చెప్పున్నాడు, ఇక్కడ ఎవరు అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని కోరారు. ఇక్కడ గెలవడం కోసం విష ప్రచారంకు తెరలేపి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. ఇలాంటి వలస వాదులకు ప్రజలు గెట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఇక్కడి ప్రజలు తుమ్మలను తరిమికొట్టినా మళ్ళీ ఒక్కడికి వచ్చి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నాడని అన్నారు. మీరంతా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ఆర్‌జేసీ కృష్ణ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, అమరగాని వెంకన్న, ఖామర్, పొట్ల రామనాథం, కోటేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, గౌతమ్ బాబా, వెంకటకృష్ణ, పోట్ల శ్రీకాంతన, అసిఫ్ అహ్మద్, బంద వెంకటేష్, కన్నం ప్రసన్న కృష్ణ, పిట్టల ప్రవీణ్, బొల్లేపల్లి విజయ్, రవీందర్ పాల్గొన్నారు.

# 52 మంది నామినేషన్లు దాఖలు

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 8 – ప్రభాతవార్త:



ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో ఇప్పటి వరకు 52 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పినపాకలో ఏడు గురు, ఇల్లెం దులో 13 మంది, కొత్తగూడెంలో 15 మంది, అశ్వా రావుపేటలో 9 మంది, భద్రాచలంలో 8 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. నామినేషన్ల స్వీకరణకు రెండు రోజులు సమయం ఉన్నందున రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో రద్దీ ఉండే అవకాశం ఉందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలతో సిద్ధంగా ఉండాలని ఆర్‌వోలకు సూచించారు. నామినేషన్లు వేసేందుకు ఇంకా కేవలం రెండు రోజులు మాత్రమే అనగా 9,10 తేదీలు మాత్రమే ఉన్నందున నామినేషన్లు వేసేందుకు అధిక సంఖ్యలో వస్తే ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా నామినేషన్ వేయడంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై అభ్యర్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థులు వస్తే సీరియల్ నంబర్లతో టోకెన్లు జారీ చేయాలని, టోకెన్లు క్రమసంఖ్య ప్రకారం నామినేషన్లు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ తీసుకున్న తేదీ, సమయం తప్పనిసరిగా రిజిస్టర్లలో నమోదు చేయాలని చెప్పారు. నామినేషన్ వేసేందుకు ఐదుగురికి అలాగే మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్లు దాటి వచ్చేందుకు అనుమతి లేనందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే సమయం ఉన్నట్లు చెప్పారు.

# నేడో రేపో జలగం నామినేషన్

- స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటారా.?

కొత్తగూడెం, నవంబర్ 8 – ప్రభాతవార్త:



దివంగత మాజీ ముఖ్య మంత్రి సర్దార్ జలగం వెంగళరావు కుమారుడు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు నేడో రేపో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తారా... లేదా వేరే పార్టీ మద్దతుతో బరిలో ఉంటారా అనే విషయం ఇంకా తెలియరాలేదు. అయితే కొత్తగూడెం జనరల్ స్థానం నుంచి ఖచ్చితంగా పోటీ చేస్తారని, నామినేషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని, అయితే గురు, శుక్రవారాల్లో ఆయన ఖచ్చితంగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు అనుచరులు చెప్పున్నారు. జలగం నామినేషన్ సందర్భంగా తన అభిమానులు, అనుచరులతో కలిసి ప్రదర్శనగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వారు తెలిపారు.

# జిల్లాలో జోరుగా నామినేషన్ల ప్రక్రియ





- 18 మంది నామినేషన్లు దాఖలు

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 8 – ప్రభాతవార్త:

జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరుగుతున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి బుధవారం 18 నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల పర్యవేక్షణలో దాఖలైన నామినేషన్ల వివరాలను ఆమె వెల్లడించారు. పినపాక నియజకవర్గం నుంచి గుగులోత్ రమేష్ (విద్యార్థుల రాజకీయ పార్టీ), కోడెం వెంకటేశ్వర్లు (స్వతంత్ర అభ్యర్థి), ఇల్లెందు నియోజకవర్గం నుంచి గుమ్మడి అనురాధ (స్వతంత్ర అభ్యర్థి), బానోత్ మోహన్ (స్వతంత్ర అభ్యర్థి), బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ (కాంగ్రెస్), కొత్తగూడెం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థులు కటుకోజ్వల నాగేశ్వరరావు, కొయ్యల సరిత, ససప కోటేశ్వరరావు, అజాం షేక్, తల్లాడ వెంకటేశ్వర్లు (అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ పార్టీ), యెర్రా కామేశ్వర్ (బహుజన్ సమాజ్ పార్టీ), కూనంనేని సాంబ శివరావు (కమ్యూనిటీ పార్టీ ఆఫ్ ఇండియా), అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి వాసం పోలయ్య (ఆజాద్ పార్టీ), పద్దం వెంకట రమణ (అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రీఫామ్స్ పార్టీ), జారె ఆదినారాయణ (కాంగ్రెస్), ఊకె రవి (గోండ్వాన దండకారణ్య పార్టీ), భద్రాచలం నియోజకవర్గం నుంచి కుంజా ధర్మారావు (బీజేపీ), కుంజా సంతోష్‌కుమార్ (బీజేపీ), కారం పుల్లయ్య (సీపీఐ ఎం) నామినేషన్లు దాఖలు చేశారని అన్నారు.

# కేటీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరిన సీపీఐ కౌన్సిలర్లు

-బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

కొత్తగూడెం, నవంబర్ 8 – ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన సీపీఐ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. దీంతో కొత్తగూడెంలో సీపీఐ పార్టీకి షాక్ తగిలినట్లైంది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ సిద్ధాంతాలు, కేసీఆర్ ఆశయాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. వనమా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ... తెలంగాణ రథ సారధి , తెలంగాణ జాతి పితగా కేసీఆర్ నాయకత్వంలో బీఆరఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్దినద కోసం యావత్ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం యావత్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం వస్తున్న కార్యక్రమాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. అదే విధంగా నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం చేస్తున్న అభివృద్ధి పనులు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చే వారి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని, వారి గెలుపు కోసం శక్తివంచన లేకుండా శ్రమిస్తానని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వై.శ్రీనివాసరెడినడ, కౌన్సిలర్లు బోయిన విజయకుమార్, సత్యనారాయణ చారీ, మాచర్ల రాజకుమారి, నేరెళ్ల సమైక్య, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష

ఓటర్ల మార్పులు, చేర్పులపై ఈ నెల 10లోగా పరిష్కారం

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ వెల్లడి

ఖమ్మం, నవంబర్ 8, ప్రభాతవార్త :



సువిధ యాప్ ద్వారా అనుమతులు ఇస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇప్పటి వరకు సువిధ ద్వారా 424 అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. కొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తి చేసి రాజకీయ పార్టీల అభ్యంతరాలు ఉంటే స్వీకరించి ఈ నెల 10లోగా పరిష్కరిస్తామన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పాఠశాలల పేర్లు తప్పుగా పడడంతో పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు ఇందులో అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. ఇందులో ఖమ్మం నియోజకవర్గం నుండి పాండురంగాపురం, ఖానాపురం, కొత్తూరు, పాలేరు నియోజకవర్గం నుండి పెద్దతండ, బోద్యతండ, నాయకన్ గూడెం, వైరా నియోజకవర్గం మత్కేపల్లి, పందిళ్ళపల్లి, రామకృష్ణాపురం ఆళ్ళపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. సత్తుపల్లి మండలం అయ్యగారిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి 1728మంది ఓటర్లు ఉండడంతో ఆక్జిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు ఆయన అన్నారు. నామినేషన్ల స్వీకరణ విషయంలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా...? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమలరావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్‌ఆర్‌ఏ విద్యాసాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధి నున్న నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ గోపాల్‌రావు, టీడీపీ పార్టీ ప్రతినిధి పాలడుగు టీఆర్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లను చైతన్యపర్చేందుకు అవగాహన

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 8 – ప్రభాతవార్త: ఓటర్లను చైతన్యపర్చేందుకు కళాజాత బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీపీ ఆర్‌వో శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయం పరిసరాలు, సింగరేణి హెడ్డాఫీస్, మున్సిపల్ కార్యాలయ పరిధి తదితర ప్రాంతాల్లో ఓటరు చైతన్య అవగాహన కళాజాత నిర్వహించినట్లు చెప్పారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశాల మేరకు ఓటరు చైతన్య కళాజాత నిర్వహించినట్లు చెప్పారు. 2018 సంవత్సరంలో జిల్లాలో 166 పోలింగ్ కేంద్రాల్లో తక్కువ శాతం పోలింగ్ నమోదు అయినందున అట్టి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఓటరు చైతన్య కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులు ప్రతీ ఒక్కరూ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కళాకారులు బాలకృష్ణ, అలవాల కృపానందం, మిట్టపల్లి నరేందర్, ముత్తవరం ధనలక్ష్మీ, గుగులోత్ నీల, కొసరాలు పాల్గొన్నారు.